www.aksharamtelugudaily.com

సుప్రభ
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 21 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 336 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఈనెల 24న హైదరాబాద్‌కు అమిత్‌షా

## భూ సేకరణ, విధానపరమైన
# ప్రక్రియలు వేగవంతం

-ఆర్ఆర్ఆర్ దక్షిణభాగానికి కేంద్రం పచ్చజెండా
-జాతీయ రహదారిగా ప్రకటించేందుకు అంగీకారం
-200 కోట్ల యుటిలిటీస్ తరలింపు భారం భరిస్తాం: గడ్కరీ
-హైదరాబాద్-విజయవాడ ఆరు వరుసలు,
-హైదరాబాద్-కల్వకుర్తి నాలుగు వరుసలకు అనుమతివ్వండి
-రేవంత్ విజ్ఞప్తి.. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి
-గెలుపు గుర్రాలపై రేవంత్‌కు స్వేచ్ఛ
-లోక్‌సభ అభ్యర్థులను గుర్తించి, ప్రతిపాదించండి
-సీఎం రేవంత్‌రెడ్డికి అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్
-సీట్ల వారీగా కసరత్తును వివరించిన రేవంత్
-ఎన్నికల తర్వాతనే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ
-భట్టితో కలిసి వేణుగోపాల్‌తో సుదీర్ఘ చర్చలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్):** రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించేందుకు కేంద్రం సానుకూలంగా స్పందించింది. ఆ మేరకు ప్రతిపాదనలను పంపాలని జాతీయ రహదారుల సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులను కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశించారు. దీంతో.. చౌటుప్పల్-అమన్‌గల్-షాద్‌నగర్-సంగారెడ్డిని కలుపుతూ 182 కి.మీ. మేర నిర్మించనున్న దక్షిణ ఆర్ఆర్ఆర్ పనులు వేగం పుంజుకోనున్నాయి. ఇప్పటికే ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగాన్ని కేంద్రం జాతీయ రహదారిగా ప్రకటించింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సీఎం వెంట ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రహదారుల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి

## నేటి నుంచి మేడారం
# మహాజాతర

సాయంత్రం గద్దెలపైకి సారలమ్మ
ఆ వెంటే గోవిందరాజులు, పగిడిద్దరాజులు
భారీ సంఖ్యలో తరలివస్తున్న భక్తులు
ఇప్పటికే 60 లక్షల మంది మొకులు
రూ.105 కోట్ల నిధులతో వసతులు
సీసీ, డ్రోన్ కెమెరాలతో పోలీస్‌శాఖ నిఘా
తపాలాశాఖ ద్వారా బంగారం మొక్కులు
భక్తులకు రవాణా, వైద్య, పారిశుద్ధ్య సేవలు

**ములుగు, ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్):** తెలంగాణ మహా కుంభమేళాకు తెరలేచింది. వన జాతర మేడారం జనంతో నిండుతున్నది. సమ్మక-సారలమ్మ జాతరలో కీలక ఘట్టం మొదలయ్యే తరుణం రానే వచ్చింది. కార్లు, బస్సులు, వ్యాన్లు, ఆటోలు, ఎడ్లబం డ్లు.. అన్ని మేడారం బాట పడుతున్నాయి. కొ న్ని గంటల్లో మొదలయ్యే మేడారం జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. తెలంగాణతోపాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీగా మేడారం చేరుకుంటున్నారు.

గద్దెపైకి చేరిన జంపన్న

సమ్మక్క తనయుడు కన్నెపల్లిలో కొలువైన జంపన్న మంగళవారం రాత్రి 7.09 గంటలకు బయలుదేరి 8 గంటలకు వాగు ఒడ్డున ఉన్న గద్దెపైకి చేరుకున్నాడు. పూజారి పోలెబోయిన సత్యం కన్నెపల్లిలోని ఇంటిలో పూజా సామగ్రిని శుద్ధిచేసిన అనంతరం

## కరీంనగర్‌లో భారీ
# అగ్నిప్రమాదం

-తప్పిన ప్రాణనష్టం.- పేలిన 5 గ్యాస్ సిలిండర్లు..
- పెద్ద ఎత్తున ఎగిసిపడ్డ మంటలు- కాలిపోయిన 20 గుడిసెలు
- భయంతో పరుగులు తీసిన స్థానికులు

**కరీంనగర్ ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్):** కరీంనగర్ లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. జగిత్యాల రహదారిలోని సుభాష్‌నగర్‌లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వాళ్లు పూరిళ్లు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. మంగళవారం ఓ ఇంట్లో ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా పక్కన ఉన్న పూరిళ్లకు అంటుకోవడంతో భారీ శబ్దంతో

➢ మిగతా 2లో..

## లోక్‌సభ ఎన్నికలపై ఈసీ
# కసరత్తు పూర్తి..

మార్చి 9 తర్వాత షెడ్యూల్ విడుదల..!

**హైదరాబాద్ ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్):** లోక్‌సభ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో కేంద్ర ఎన్నికల సంఘం సమాయాత్తమైంది. ఈ మేరకు ఎన్నికల నిర్వహణపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. వచ్చే నెల ఈసీ సార్వత్రిక ఎన్నికల నగారా మోగించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. మార్చి 9వ తేదీ తర్వాత లోక్‌సభ ఎన్నికల తేదీలను

➢ మిగతా 2లో..

## రెగ్యులర్ బస్ సర్వీసులను
# తగ్గించాం

### ఆర్టీసీ ఎండీ సజ్జనార్

## వనదేవతలకు
# జనజాతర..

**హైదరాబాద్ ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్):** రెండేళ్లకోసారి జరిగే.. మేడారం వనదేవతల జాతర నేటితో మ్మెదలైంది. ఇప్పటికే లక్షలాది భక్తులు అమ్మవార్లను దర్శించుకునేందుకు.. వస్తున్నారు. నేడు ... సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెకు చేరుకుంటారు. ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా.. ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరైన.. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నేటితో మ్మెదలైంది. వన దేవతలను దర్శించుకు నేందుకు.. నెలరోజుల నుంచి భక్తులు వస్తూనే ఉన్నారు. సమ్మక్క సారలమ్మ నామస్మరణతో మేడారం.. హోరెత్తిపోతోంది. కోరిన కోర్కెలు తీర్చే.. తల్లులను చూడమని వేడుకుంటున్నారు. విద్యుద్దీపకాంతులతో మేడారం ధగధగ లాడు తోంది. తెలంగాణ కొంగు బంగారం మేడారం.. మహాజాతర. ఈ జాతర కోసం భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారు. వన జాతరను ప్రభుత్వం

➢ మిగతా 2లో..

## స్విస్‌ను మరిపించేలా
# కశ్మీరు!

-గొప్ప పర్యాటక ప్రాంతంగా మలుస్తాం
-కుటుంబ పాలన నుంచి విముక్తి
-రాష్ట్ర ప్రజలతో నేరుగా మమేకం: మోదీ

● 2లో

## బీఆర్ఎస్‌తో పాత్తు అంటే
# చెప్పుతో కొట్టండి.

- ఆ ఊసెత్తితే జనం మమ్మల్ని కొట్టేలా ఉన్నారు
- బీజేపీ వైపు రాముడు, మోదీ..- బీఆర్ఎస్, కాంగ్రెస్ వైపు రాక్షసులు
- ఆర్టికల్ 370 రద్దు చేసిన మోదీకి 370 సీట్లిద్దాం
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

● 2లో

# నేటి నుంచి మేడారం మహాజాతర

జంపన్న గద్దెకు అలుకుపూతలు నిర్వహించి ఆయన ప్రతిరూపమైన డాలు, కర్రకు ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. గ్రామ మహిళలు ఊరు పొడవునా నీళ్లారబోస్తూ జంపన్నను సాగనంపారు.

నేడు గద్దెపైకి సారలమ్మ..
కన్నెపల్లిలోని సారలమ్మ గుడిలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. సారలమ్మను కన్నెపల్లి నుంచి మేడారం గద్దెలపైకి తెచ్చే ప్రక్రియ బుధవారం మొదలుకానున్నది. ఆదివాసీ సంప్రదాయం ప్రకారం సాయంత్రం ఆరు గంటలకు పూజలు నిర్వహిస్తారు. ఆదివా సీ పూజారులు, మంత్రి సీతక్క, ములుగు కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్లు, ఏఎస్పీలు కలిసి కన్నెపల్లి నుంచి సారలమ్మను మేడారంలోని గద్దెల వద్దకు తీసుకొస్తారు. ఈలోపే పూజారులు, అధికారులు కొండాయి నుంచి గోవిందరాజులును, పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజును మేడారం గద్దెల వద్దకు చేరుస్తారు. వరాల తల్లి సమ్మక గురువారం మేడారం గద్దెలపైకి రానున్నది. ఇద్దరు వన దేవతలు గద్దెలపై ఉండే శుక్రవారం మేడారం మొత్తం భక్తులతో కిటకిటలాడుతుం ది. శనివారం వన దేవతలు గద్దెలపై నుంచి వనంలోకి వెళ్లడంతో జాతర ముగుస్తుంది.

1.50 కోట్ల మంది వస్తారని అంచనా..
మేడారం మహా జాతరకు ఈసారి కోటిన్నర మంది వస్తారని అంచనా. అందుకు అనుగుణంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. మేడారంలో తాతాలిక ఏర్పాట్లతోపాటు ఈ ఏడాది శాశ్వత ఏర్పాట్లపైనా దృష్టి సారించింది. ఈ జాతర కోసం రూ.110 కోట్లు ఖ ర్చు చేస్తున్నది. ఇప్పటికే 60 లక్షల మంది మేడారంలో మొకులు సమర్పించుకున్నారు.

6 కిలోమీటర్ల పొడవున స్నాన ఘట్టాలు
సమ్మక, సారలమ్మ గద్దెల వద్దకు వచ్చే అ న్ని వర్గాల భక్తులకు సులభంగా దర్శనం చేసుకొనేలా ఏర్పాట్లు చేశారు. ఉచిత దర్శనానికి ఐదు క్యూలైన్లు, వికలాంగులు, వీవీఐపీల కోసం ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. వన దేవతలకు బెల్లం (బంగారం) సమర్పించే ప్రక్రియ ఉచితమే. పుణ్య స్నానాలు ఆచరించేందుకు జంపన్న వాగుకు ఇరువైపులా ఆరు కిలోమీటర్ల పొడవున స్నాన ఘట్టాలు నిర్మించారు.

300 ఎల్ఈడీ స్క్రీన్ల ఏర్పాటు
జాతర ప్రదేశాన్ని 450 సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో సెంట్రల్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షిస్తున్నారు. భద్రత కో సం 12 వేల మంది పోలీసులను మోహరిం చారు. జాతరలో 300 ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. జాతర పరిసర ప్రాంతాల్లో 33 పార్కింగ్ స్థలాలను ఏర్పాటుచేశారు. ఆలయ పరిసర ప్రాంతాలను 10 జోన్లు, 38 సెక్టార్లు, 60 సబ్ సెక్టర్లుగా విభజించి సెక్టార్ల వారీగా అధికారులు సిబ్బందిని నియమించా రు. సెక్టోరల్ అధికారులకు ఇచ్చిన వాకీటాకీ ద్వారా సమస్యలను ఎప్పటికప్పుడు పరిషరిస్తున్నారు. దాదాపు 16 వేల మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు.

అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా
ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా రూ.13.50 కోట్లతో పనులు చేపట్టారు. 17 ఇన్ ఫిల్టరేషన్ వెల్స్, 495 ప్రాంతాల్లో 5వేల ట్యాప్స్ ఏర్పాటుచేశారు. విద్యుత్తుకు అంతరాయం కలగకుండా 40 జనరేటర్లు ఏర్పాటు చేశారు. 210 ట్రాన్స్‌ఫార్మర్లను ప్రత్యేకంగా బిగించారు. ఏడు ఓవర్ హెడ్ ట్యాంకులతో తాగునీరు అందిస్తున్నారు. 8,400 తాతాలిక మరుగుదొడ్లు 500 ప్రాం తాల్లో ఏర్పాటు చేశారు. మరుగుదొడ్ల శుభ్రత కోసం 300 మంది సిబ్బందిని నియమించారు. 300 మినీ డంపింగ్ యా ర్డులు, గద్దెలు, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంచేసేలా మూడు షిఫ్టులో పనిచేసేలా సిబ్బందిని నియమించారు.

100 పడకలతో దవాఖాన
వైద్య సేవల కోసం ఆరోగ్య శాఖ ఏర్పాట్లు చేసింది. వన దేవతల గద్దెల పకనే ఉన్న వైద్య శాఖ భవనంలో 100 పడకల దవాఖానను ఏ ర్పాటు చేసింది. 108, 104 వాహనాలను సి ద్ధం చేసింది. 25 మంది వైద్యులు, 120 మం ది వైద్యాధికారులు, 857 మంది పారా మెడికల్ సిబ్బందిని నియమించారు. 75 వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ జాతరలో ప్రత్యేకంగా 30 మొబైల్ అంబులెన్స్‌లను ఎర్పాటు చేశారు.

ఆన్‌లైన్‌లో బంగారం మొక్కులు
తపాలాశాఖ దేవాదాయశాఖ సమన్వయం తో బంగారం (బెల్లం) ప్రసాదంగా సరఫరా చేసేందుకు ఈ-పేమెంట్ వసతి కల్పించింది. దేశంలోని ఏ ప్రధాన పోస్టాఫీసు ద్వారానైనా ఆన్‌లైన్‌లో బంగారం మొక్కులు చెల్లించవ చ్చు. భక్తులు కేజీ బంగారం (బెల్లం)కి రూ.60 చొప్పున చెల్లించి ఈ సౌకర్యాన్ని పొందవచ్చని, సర్వీసు చార్జీలు అదనంగా చెల్లించాల్సి ఉంటుందని తపాలా శాఖ వెల్లడించింది.

మేడారం అభివృద్ధికి వంద ఎకరాలు
మేడారం ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కమిటీని నియమించి వంద ఎకరాల భూ సేకరణ చేపట్టి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మంగళవారం ఆమె మేడారంలో మీడియాతో మాట్లాడారు. చరిత్ర పరిశోధకులు సమ్మక్క- సారలమ్మ పూజారుల సహకారంతో తల్లుల వాస్తవ చరిత్ర ప్రపంచానికి తెలిసేలా శిలా శాసనాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. జాతరకు గవర్నర్‌తోపాటు సీఎం, కేంద్ర, రాష్ట్ర మంత్రులు దర్శనానికి రానున్నట్టు సీతక్క వెల్లడించారు.

మేడారం జాతరకు ఆరు వేల బస్సులు
మేడారం జాతరకు గ్రేటర్ హైదరాబాద్ సహా రాష్ట్రంలోని అన్ని డిపోల నుంచి 6000 ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. రెండేండ్లకోసారి జరిగే మహాజాతరకు వచ్చే భక్తుల రద్దీకి అనుగుణంగానే ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులు 30 ప్రత్యేక రైళ్లను ఏర్పాటుచేశారు.

# ఈనెల 24న హైదరాబాద్‌కు అమిత్‌షా

**హైదరాబాద్ ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్):**
కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ నెల 24వ తేదీన రాష్ట్రానికి రానున్నారు. పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణ బీజేపీ నిర్వహిస్తోన్న విజయ సంకల్ప యాత్రలో ఆయన పాల్గొననున్నారు. కాగా, లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ ఎన్నికల ప్రచారానికి నేటి నుంచి శ్రీకారం చుట్టారు. ఛార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం నుంచి ప్రచారం మొదలుపెట్టింది. కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి రావాలని, తెలంగాణలో పది ఎంపీ సీట్లలో గెలుపే లక్ష్యంగా విజయ సంకల్ప రథయాత్రలను కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఐదు క్లస్టర్లలో నిర్వహించే ఈ యాత్రలో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, బీజేపీ పాలిత సీఎంలు, కేంద్రమంత్రులు, జాతీయపార్టీ ముఖ్యనేతలు యాత్రల్లో పాల్గొంటున్నారు.

# కరీంనగర్‌లో భారీ అగ్నిప్రమాదం

ఐదు గ్యాస్ సిలిండర్లు పేలిపోయాయి. దీంతో పెద్దఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. సమీప ప్రాంతాలకు మంటలు వ్యాపిస్తుండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కాగా అప్పటికే 20 వరకు గుడిసెలు కాలి బూడిదయ్యాయి. పూరిళ్లలోని వలస కార్మిక కుటుంబాలు మేడారం జాతరకు వెళ్లడంతో ప్రాణనష్టం తప్పింది. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## లోక్‌సభ ఎన్నికలపై ఈసీ

# కసరత్తు పూర్తి..

ఈసీ ప్రకటించే అవకాశం ఉందని జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి.కాగా, పార్లమెంట్ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను కూడా నిర్వహించేందుకు ఈసీ ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. లోక్‌సభ ఎన్నికలతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందులో భాగంగానే ఈసీ బృందం గత కొన్ని రోజులుగా వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తోంది. రాజకీయ పార్టీలు, స్థానిక అధికారులతో సమావేశాలు నిర్వహించిన అధికారులు షెడ్యూల్‌ను కూడా సిద్ధం చేసినట్లు సమాచారం.

వీటితోపాటు జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలను కూడా నిర్వహించాలని ఈసీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ అధికారులతో మార్చి 8, 9 తేదీల్లో ఈసీ బృంద భేటీ కానున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సంసిద్ధతను పరిశీలించేందుకు మార్చి 12,13 తేదీల్లో జమ్మూకశ్మీర్‌లో పర్యటించనున్నట్లు సమాచారం. లోక్‌సభతో పాటే అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించే అవకాశాలపై ఒక అంచనాకు రానున్నట్లు తెలుస్తోంది.
గతంలోలానే ఈ సారి కూడా ఏప్రిల్ మే నెలల్లోనే సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేలా ఈసీ ఏర్పాట్లు చేస్తోంది. గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్ ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకూ ఏడు దశల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించారు.

# భూ సేకరణ, విధానపరమైన ప్రక్రియలు వేగవంతం

శ్రీనివాసరాజు, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి ఆర్‌ఆర్‌ఆర్ అంశాన్ని గడ్కరీ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రంలోని పలు జాతీయ రహదారుల విస్తరణకు అనుమతులతోపాటు.. పలు కీలకమైన రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు రాష్ట్ర రహదారుల జాబితాను గడ్కరీకి అందజేశారు. వాటిని జాతీయ రహదారులుగా ప్రకటించాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగం (చౌటుప్పల్-భువనగిరి-తూప్రాన్-సంగారెడ్డి-కంది) పరిధిలో కరెంటు స్తంభాలు, భవనాలు తదితర వనరుల తరలింపునకు సంబంధించిన యుటిలిటీస్ తొలగింపు వ్యయానికి సంబంధించి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనపై చర్చ జరిగింది.

10 నెలల క్రితం యుటిలిటీస్ తరలింపు భారాన్ని(రూ.200 కోట్లు) రాష్ట్ర ప్రభుత్వమే భరించాలంటూ ఎన్‌హెచ్ఏఐ అధికారులు స్పష్టం చేశారు. దానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోకపోవడంతో ఈ విషయంలో ప్రతిష్టంభన నెలకొందని సీఎం రేవంత్ వివరించారు. తమ సర్కారు ఏర్పాటయ్యాక ఆ వ్యయాన్ని భరిస్తామంటూ ఎన్‌హెచ్ఏఐకి లేఖ పంపినట్లు గుర్తుచేశారు. దీనిపై గడ్కరీ ఎన్‌హెచ్ఏఐ అధికారులను ఆరా తీశారు. "యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని మెలిక పెట్టిందెవరు?" అంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తే.. భవిష్యత్‌లో టోల్ ఆదాయాల్లో సంబంధిత రాష్ట్రాలకు సగం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని కేంద్రమే భరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఆర్‌ఆర్‌ఆర్ భూసేకరణ, విధానపరమైన ప్రక్రియలను వేగవంతంగా పూర్తిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సూచించారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరువరుసలకు పెంచడం, హైదరాబాద్-కల్వకుర్తి రోడ్డును నాలుగు వరుసల రహదారిగా విస్తరించడం, కీలక రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా గుర్తించడంపై రేవంత్ చేసిన విజ్ఞప్తులకు గడ్కరీ సానుకూలంగా స్పందించారు. కన్‌స్ట్రక్షన్ ఆఫ్ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్(సీఆర్ఐఎఫ్) నిధుల మంజూరుకు అవసరమైన ప్రతిపాదనలను పంపాలని రేవంత్‌కు సూచించారు.

ఈ రోడ్లను అప్‌గ్రేడ్ చేయాలని వినతి

1. మరికల్-నారాయణపేట్- రామసముద్ర(63 కి.మీ)
2. పెద్దపల్లి-కాటారం(66 కి.మీ)
3. పుల్లూర్- అలంపూర్- జటప్రోలు- పెంట్లవెల్లి- కొల్లాపూర్- లింగాల్- అచ్చంపేట- డిండి- దేవరకొండ- మల్లేపల్లి నల్లగొండ(225 కి.మీ)
4. వనపర్తి-కొత్తకోట-గద్వాల-మంత్రాలయం(110 కి.మీ)
5. మన్నెగూడ-వికారాబాద్-తాండూర్- జహీరాబాద్-బీదర్(134 కి.మీ)

6. కరీంనగర్-సిరిసిల్ల-కామారెడ్డి-ఎల్లారెడ్డి-పిట్లం(165 కి.మీ)
7. ఎర్రవెల్లి క్రాస్ రోడ్- గద్వాల-రాయచూర్(67 కి.మీ)
8. జగిత్యాల-పెద్దపల్లి-కాల్వ శ్రీరాంపూర్- కిష్టంపేట-కల్వపల్లి-మోరంచపల్లి-రామప్ప దేవాలయం-జంగాలపల్లి(164 కి.మీ)
9. సారపాక-ఏటూరునాగారం(93 కి.మీ)

10. దుద్దెడ-కొమురవెల్లి-యాదగిరిగుట్ట- రాయగిరి క్రాస్‌రోడ్(63 కి.మీ)
11. జగ్గయ్యపేట-వైరా-కొత్తగూడెం(100 కి.మీ)
12. సిరిసిల్ల-వేములవాడ-కోరుట్ల(65 కి.మీ)
13. భూత్పూర్-నాగర్‌కర్నూల్- మన్ననూర్- మద్దిమడుగు-గంగలకుంట- సిరిగిరిపాడు(166 కి.మీ)
14. కరీంనగర్-రాయపట్నం(60 కి.మీ)

## బీఆర్ఎస్‌తో పొత్తు అంటే

# చెప్పుతో కొట్టండి.

**తాండూరు, ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్):**
బీఆర్ఎస్ తో పొత్తు అన్న వాళ్లను చెప్పుతో కొట్టాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పిలుపునిచ్చారు. పొత్తుపై మీడియాకు పదే పదే లీకు లిచ్చే ఫాల్తూ రాజకీయ నాయకులను కూడా చెప్పుతో కొట్టాలని అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా తాండూరులో జరిగిన విజయ సంకల్ప్ యాత్రలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ తో పొత్తు అనే ఊసెత్తితే తమను జనం కొట్టేలా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయి కారీ ఒప్పందం నడుస్తోందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని కాగ్, విజిలెన్స్, కేంద్ర నివేదికలు తేల్చినా కేసీఆర్ సహా బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేయడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం ఆస్తులను ఎందుకు జప్తు చేయడం లేదన్నారు. బీజేపీకి రాముడు, మోదీ ఉన్నారని, కాంగ్రెస్, బీఆర్ఎస్ వైపు రాక్షసులున్నారని చెప్పారు. 370 ఆర్టికల్ ను రద్దు చేసిన మోదీకి 370 ఎంపీ సీట్లను గిఫ్ట్ ఇద్దామని బండి సంజయ్ అన్నారు. తాను బతికున్నంత వరకు హిందుత్వం, ధర్మరక్షణ కోసం పోరాడుతూనే ఉంటానని తెలిపారు.

## వనదేవతలకు

# జనజాతర..

ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. హైదరబాద్ కు 230 కిలోమీటర్ల దూరంలోని ములుగు జిల్లా మేడారంలో మాఘ పౌర్ణమి రోజున అంటే.. నేటితో జాతర ప్రారంభమైంది. 25వ తేదీ వరకు జరగనుంది. సుమారు కోటిన్నర మంది భక్తులు ఈ జాతరకు వచ్చి.. వనదేవతలను దర్శించుకుంటారు. మ్మెత్తం నలభై వేల మంది.. సిబ్బంది.. జాతర కోసం పనిచేస్తున్నారు. మరోవైపు.. గిరిజన సంస్కృతి సంప్రదాయాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల నుంచి సమ్మక్క భర్త పగిడిద్దరాజును బయలుదేరారు. పూజారులు పాదయాత్రగా.. నేడు గద్దె తీసుకువస్తారు. కన్నెపల్లి నుంచి సారలమ్మ.. ఇవాళే గద్దెను చేరుకుంటారు. చిలుకల గుట్టలో భరిణె రూపంలోని సమ్మక్కను రెండో రోజున గద్దెపై ప్రతిష్టిస్తారు. మూడో రోజు నుంచి భక్తులు మ్మెక్కులు చెల్లించుకుంటారు. నాలుగో రోజున దేవతలు వన ప్రవేశం చేస్తారు. గోదావరి నదికి ఉపనది అయిన జంపన్న వాగులో భక్తులు స్నానాలు చేసి.. అనంతరం దర్శనాలు చేసుకుంటారు. ఈ ఏడాది పుష్కలంగా నీటిని వదిలారు. ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. భద్రతా విషయంలో ఎక్కడా రాజీపడలేదు. సుమారు 11 వేల మంది పోలీసులు విధుల్లో ఉన్నారు. అర కిలోమీటరుకు ఒక పోలీసు అవుట్‌పోస్ట్ చొప్పున జాతరలో కనిపిస్తుంది. ఇవి.. ప్రభుత్వ కంట్రోల్ రూమ్ తో అనుసంధానించారు. దాదాపు 22 వేల సీసీ కెమెరాలు.. నిరంతంర పర్యవేక్షిస్తూనే ఉంటాయి. డ్రోన్లు సైతం ఉపయోగిస్తున్నారు. మహా జాతరలో తప్పిపోయే వారి కోసం.. 11 ఎల్ఈడీ స్క్రీన్స్, పబ్లిక్ మైక్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. పది వైఫై కేంద్రాలను తెలంగాణ ఐటీ శాఖ అధికారులు ప్రారంభించారు. ఈ మహా జాతర కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసింది. పార్కింగ్ చేసేందుకు దాదాపు వెయ్యి ఎకరాలకు పైగానే కేటాయించారు. మరోవైపు సుమారు 32 ఎకరాల్లో బస్‌స్టేషన్ ఉంది. జంపన్నవాగు వరకు మినీ బస్సులు నడుస్తాయి. మేడారం జాతరకు ఎప్పుడూ ఉండే ట్రాఫిక్ సమస్యపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఆరోగ్య శిబిరాలను సైతం ఏర్పాటు చేశారు. ఆహారం, నీటి నాణ్యత పరిశీలనకు ఆహారభద్రత అధికారులు సైతం విధుల్లో ఉన్నారు.

హెలికాప్టర్ సేవలు ప్రారంభం..
మేడారం భక్తులకు హెలికాప్టర్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఫిబ్రవరి 21 నుంచి 25 వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. హనుమకొండ నుంచి హెలికాప్టర్ సేవలు అందుబాటులో ఉంటాయి. ఇలా వెళ్లిన వారికి ప్రత్యేక దర్శనం ఉంటుంది. మొక్కులు చెల్లించిన తర్వాత తిరుగు ప్రయాణం ఉంటుంది. అదేవిధంగా ప్రత్యేకంగా హెలికాప్టర్ జాయ్ రైడ్ కూడా ఉంటుంది. జాతర పరిసరాలను విహంగ వీక్షణం చేయవచ్చు. హన్మకొండ నుంచి మేడారం జాతరకు ప్రయాణీకులు ఒక రౌండ్ ట్రిప్‌తో సహా విఐపి దర్శనాన్ని పొందవచ్చు. దీని ధర ఒక్కొక్కరికి రూ. 28,999 హెలికాప్టర్?లో ఒకేసారి ఆరుగురు ప్రయాణించే వీలు ఉంది. మరో రైడ్ జాతర జరిగే ప్రాంతం మీదుగా 6 నుంచి 7 నిమిషాల పాటు గాలిలో హెలికాప్టర్ చక్కర్లు కొట్టనుంది. అమ్మ వారి గద్దెల పక్క నుంచి మొద లయ్యే రైడ్? జంపన్న వాగు, చిలుకల గుట్ట పక్క నుంచి చుట్టూరా ఉండే జాతర పరిసరాల మీదుగా ఉంటుంది. దీని కోసం ఒక్కొక్కరి నుంచి రూ. 4800 ఛార్జీ వసూలు చేయనున్నారు. హెలికాప్టర్ టిక్కెట్లు, ఇతర సమాచారం కోసం, ఈ ఫోన్ : 74834 33752, 04003 99999 నంబర్‌లను లేదా ఆన్‌లైన్ లో సంప్రదించవచ్చు.

# స్విస్‌ను మరిపించేలా కశ్మీరు!

**-రూ.32 వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం**
**-విద్యుతోనే ఆర్థికంగా దేశం అగ్రగామి**
**-ఐఐటీ-హెచ్ క్యాంపస్ అభివృద్ధి ప్రాజెక్టు**
**-దేశానికి అంకితం చేసిన ప్రధాని**
**-తిరుపతి ఐఐటీ, విశాఖ ఐఐఎం సహా**
**-3 ఐఐటీలు, 3 ఐఐఎంలు కూడా**
**-13,375 కోట్ల పనులకు శంకుస్థాపన**
**-వివిధ రైల్వే పథకాలు జాతికి అంకితం**
**-మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా హర్షం**

**జమ్మూ ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్):**
జమ్మూకశ్మీరు సమగ్రాభివృద్ధికి 370 అధికరణ రద్దు కీలకంగా మారిందని ప్రధా ని నరేంద్ర మోదీ అన్నారు. స్విట్జర్లాండ్‌ను మరిపించేలా కశ్మీరును పర్యాటక కేంద్రంగా మలుస్తామని ప్రకటించారు. పర్యాటకులు స్విస్‌ను సందర్శించడమే మరిచేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆయన మంగళవారమిక్కడ మౌలానా ఆజాద్ స్టేడియంలో జరిగిన బహిరంగ సభలో.. జమ్మూకశ్మీరులో రూ.32 వేల కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు/శంకుస్థాపనలు చేశారు. అనంతరం భారీవర్షం నడుమే ప్రసంగించారు. ఇక్కడ జి-20 సదస్సు నిర్వహించడం వల్ల కశ్మీరు అందాలు, సంస్కృతి ప్రపంచం దృష్టిని ఆకర్షించాయని.. అరబ్ దేశాల నుంచి పెద్దఎత్తున పెట్టుబడులు తరలివస్తున్నాయని చెప్పారు. ఈ ప్రాంతంలో నవశకం మొదలైందన్నారు. జమ్మూకశ్మీరు కుటుంబ పాలన నుంచి విముక్తి పొందిందని, కేంద్రం నేరుగా కశ్మీరీలతో మమేకం అవుతోందని తెలిపారు. ఒకప్పుడు హింస, వేర్పాటువాదం, తుపాకులు, బాంబుల మోతతో విలవిలలాడిన జమ్మూకశ్మీరు.. తన ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో ఇప్పుడు సరికొత్తగా సామరస్యం, ప్రగతి దిశగా కదులుతోందని చెప్పారు. ప్రగతిశీలక జమ్మూకశ్మీరును అందిస్తామని ప్రమాణం చేశామని.. దానిని చేసి చూపుతామని.. వచ్చే కొన్నేళ్లలో యువత కలలు నెరవేరుస్తామని తెలిపారు. జమ్మూకశ్మీరు రాష్ట్రంగా ఉన్నప్పుడు 370 అధికరణ దాని అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా మారిందన్నారు. ఆ గోడను తన ప్రభుత్వం బద్దలు కొట్టిందని చెప్పారు. ఈ అధికరణ రద్దుకు గుర్తుగా వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని 370 సీట్లలో గెలిపించాలని కోరారు. 370 అధికరణపై బాలీవుడ్‌లో ఓ సినిమా నిర్మితమవుతోందని కూడా ప్రస్తావించారు. ఈ సినిమా గురించి సోమవారమే తనకు తెలిసిందని.. అదెలా ఉంటుందో తనకు తెలియదని.. అయితే వాస్తవ సమాచారాన్ని ప్రేక్షకులకు అందజేస్తుందని భావిస్తున్నానని తెలిపారు.ంగ వీడియోను కూడా షేర్ చేశా రు. ఈ నెల 23న ఆ సినిమా విడుదల కానుంది.

# రెగ్యులర్ బస్ సర్వీసులను తగ్గించాం

**హైదరాబాద్ ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్):**

మేడారం మహా జాతరకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం 6 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. రెగ్యులర్ సర్వీసులు తగ్గించడంతో సాధారణ ప్రయాణికులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందని చెప్పారు. అందువల్ల భక్తులకు, ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని కోరుతూ సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు.తెలంగాణ కుంభమేళాగా ప్రాచుర్యం పొందిన మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరకు తరలివచ్చే భక్తజన సౌకర్యార్థం 6 వేల ప్రత్యేక బస్సులను టీఎస్ ఆర్టీసీ నడుపుతోంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి బస్సులు ఇప్పటికే మేడారానికి వెళ్లాయి. ముఖ్యంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో 51 క్యాంపులను ఏర్పాటు చేసి.. అక్కడి నుంచి ఈ ప్రత్యేక బస్సులను మేడారానికి నడుపుతున్నాం. రెండేళ్లకోసారి జరిగే ఈ మహాజాతరలో భక్తుల రద్దీకి అనుగుణంగానే ఈ 6 వేల ప్రత్యేక బస్సులను ఆర్టీసీ నడపుతున్నది. జాతరకు మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు భక్తులకు అసౌకర్యం కలగకుండా యాజమాన్యం అన్ని చర్యలు తీసుకుంటున్నది. భక్తులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఇంత పెద్దమొత్తంలో బస్సులను మేడారం జాతరకు తిప్పుతున్నదున.. రెగ్యూలర్ సర్వీసులను తగ్గించడం జరిగింది. దీంతో సాధారణ ప్రయాణికులకు కొంత అసౌకర్యం కలిగే అవకాశం ఉంది. కావున జాతర సమయంలో భక్తులకు, ఆర్టీసీ సిబ్బందికి పెద్ద మనుసుతో సహకరించాలని సాధారణ ప్రయాణికులకు విజ్ఞప్తి చేస్తున్నాను. జాతర పూర్తయ్యే వరకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని వారిని కోరుతున్నాను. తెలంగాణకే తలమానికమైన ఈ జాతరను విజయవంతం చేయడానికి ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.' అని సజ్జనార్ ట్వీట్ చేశారు.

# పకడ్బందీగా పబ్లిక్ పరీక్షలను నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్
-ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్, మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు 10వ తరగతి పరీక్షల నిర్వహణ
-ఇంటర్ పరీక్షల కోసం 24, 10వ తరగతి పరీక్షలకు 45 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
-ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి
-పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి
-ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి- 20 అక్షరం న్యూస్

జిల్లాలో ఇంటర్, 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారు లతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, 10వ తరగతి పరీక్షలు ఉదయం 9-30 గంటల నుంచి 12-30వరకు నిర్వహించడం జరుగుతుందని, మార్చి 26, 28 తేదీలలో నిర్వహించు సైన్స్ పరీక్ష ఫిజిక్స్, బయాలజీ పరీక్షలు 2 రోజులు ఉదయం 9-30 నుంచి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

జిల్లాలో పరీక్షల నిర్వహణ కోసం అవసరమైన మేర పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు, ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 24, 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 45 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. పబ్లిక్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్షా ప్రశ్న పత్రాల లీకేజీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చీఫ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్నపత్రాల కవర్ సీళ్లు ఓపెన్ చేయాలని, ఆ సమయంలో అధికారులు సెల్ ఫోన్ తీసుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన , జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఏసిపిలు ఎం.రమేష్, జి.క్రిష్ణ, సి.ఐ. క్రిష్ణ, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, ఆర్టిసి, విద్యుత్, పంచాయతీ, మునిసిపల్, పోస్టల్, ట్రెజరీ, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ జిల్లా అధికారి గెస్ట్ ఆర్టిస్ట్..!!??

- వారంలో రెండు రోజులే విధులకు హాజరు..
- హైదరాబాదులో ఉంటూ కలెక్టరేట్‌లో నౌకరి
- పైగా కింది స్థాయి సిబ్బందికి వేధింపులు
-ప్రాధాన్యత లేని శాఖ కావడంతో పట్టించుకోని ఉన్నతాధికారులు

దొమ్మటి రాజేష్ అక్షరం ప్రతినిధి పెద్దపల్లి

ఆ సారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో ఓ శాఖకు జిల్లా అధికారిగా పనిచేస్తున్నారు. ఆ అధికారి వారంలో రెండు రోజులు మాత్రేమే విధులకు హాజరవుతారు. అది కూడా జిల్లా కలెక్టర్ నుండి స్పష్టమైన ఆదేశాలు ఉండడంతో విధి లేని పరిస్థితులో ఆ సారు విధులుకు వస్తారు. ఆ సారు కార్యాలను వచ్చేది సోమవారం ప్రజావాణి కార్యక్రమం, బుధవారం మధ్యాహ్నం భోజనం పరిశీలన నేపథ్యంలోనే.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో భూగర్భ జల శాఖ జిల్లా అధికారిగా పనిచేస్తున్న రవి శంకర్ గెస్ట్ ఆర్టిస్టుగా విధులకు హాజరవుతున్నారని ఆరోపణలు సర్వత్ర విలువస్తున్నాయి. పెద్దగా ప్రాధాన్యత లేని శాఖ కావడంతో జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదని తెలుస్తుంది.

**ఆయన ఎప్పుడూ వెళ్లిన టూర్ లోనే ఉంటారు..**

పెద్దపల్లి జిల్లా భూగర్భ జల శాఖ అధికారిగా పని చేస్తున్న ఆయన కార్యాలయానికి ఎప్పుడు వెళ్ళినా టూర్ లోనే ఉన్నారని చెబుతారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం తర్వాత, బుధవారం మధ్యాహ్నం భోజనం పరిశీలన తర్వాత వీలైతే మాత్రమే ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. కార్యాలయానికి ఎప్పుడు వెళ్ళినా సారు టూర్ లోనే ఉన్నారని సిబ్బంది నుండి సమాధానం వస్తుంది.

సారు మాత్రం హైదరాబాదులో ఉంటూ పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో భూగర్భ జల శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తారు. ఆ సారు కార్యాలయానికి రావాలి అనుకుంటేనే వస్తారు.

ఇటీవల పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ముజమిల్ ఖాన్ ప్రజావాణి కార్యక్రమానికి తప్పనిసరిగా జిల్లా అధికారులు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు . దీంతో ఆ సారు వీధి లేని పరిస్థితుల్లో సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమానికి హాజరవుతారు. అలాగే జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు గురుకుల పాఠశాలలో సంక్షేమ శాఖ వసతి గృహాల్లో మధ్యాహ్నం భోజన నిర్వహణ సక్రమంగా జరిగేందుకు జిల్లా అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి బుధవారం ప్రతి జిల్లా అధికారి పాఠశాల గాని, వసతి గృహము గాని సందర్శించాలని సూచించారు. ఈ నేపథ్యంలో భూగర్భ జల శాఖ అధికారి రవి శంకర్ విధి లేని పరిస్థితిలో ఏదో ఒక పాఠశాల హాస్టల్ ను సందర్శించి వస్తారు.

కిందిస్థాయి వేధింపులు...

జిల్లా భూగర్భ జల శాఖ కార్యాలయంలో భూగర్భ జల శాఖ జిల్లా అధికారి తో పాటు సహాయ భూగర్భ జల శాఖ అధికారులు ఇద్దరు, జూనియర్ అసిస్టెంట్ ఒకరు, ఆఫీస్ సబార్డినేట్ ఒక్కరు, పొరుగు సేవలలో మరొకరు పనిచేస్తున్నారు. అయితే జిల్లా అధికారి విధులకు రాకపోయినా ఏదో వంకతో తమను వేధిస్తున్నారని కిందిస్థాయి అధికారులు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి ఒక్కరు బట్టసంచులనే వాడాలి

### మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 20 అక్షరం న్యూస్

మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆదేశాల మేరకు స్వచ్ఛ భారత్ 2023 2024 గాను మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని జండా చౌరస్తా వద్ద పలు దుకాణాలపై తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లను మరియు సింగిల్ యూస్ ప్లాస్టిక్ గ్లాసులను స్వాధీనం చేసుకుని దుకాణ యజమానులకు 500 నుండి 5000 వరకు జరిమాణాలు విధించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ ప్రజలు ప్లాస్టిక్ కవర్లను వాడరాదని బయటకు వెళ్లే క్రమంలో విధిగా వెంట బట్టసంచులను తీసుకెళ్లాలని పర్యావరణం హాని కలిగించే సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను ప్రతి ఒక్కరు నిషేధించాలని ప్లాస్టిక్ కవర్లను వాడినట్లయితే జరిమానాలు విధించడం జరుగుతుందని సింగల్ యూస్ ప్లాస్టిక్ గ్లాసులను గాని కవర్లను పెద్దపల్లి పట్టణంలో పూర్తిగా నిషేధించడం జరిగిందని 120 మైక్రాన్ల కన్నా ఎక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లని వాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆకుల వెంకటేష్, సతీష్,జూనియర్ అసిస్టెంట్లు సురేందర,రమాకాంత్,అనిల్ ,నరేష్,లక్ష్మీ నరసయ్య,సానిటరీ ఇన్స్పెక్టర్లు పులిపాక రాజు,కంప్యూటర్ ఆపరేటర్ నవీన్,బిల్ కలెక్టర్ రాజయ్య, మున్సిపల్ సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్ల వాడకం మానవాళి ఆరోగ్యానికి ప్రమాదకరం

### పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 20 అక్షరం న్యూస్

పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి మరియు కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆదేశాల మేరకు స్వచ్ఛ భారత్ 2023బి2024 గాను మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని జండా చౌరస్తా వద్ద పలు దుకాణాలపై తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లను మరియు సింగిల్ యూస్ ప్లాస్టిక్ గ్లాసులను స్వాధీనం చేసుకుని దుకాణ యజమానులకు 500 నుండి 5000 వరకు జరిమాణాలు విధించడం జరిగింది అదేవిధంగా బట్టసంచులపై వినియోగదారులకు దుకాణదారులకు అవగాహన కల్పించారు అనంతరం కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ ప్రజలు ప్లాస్టిక్ కవర్లను వాడరాదని బయటకు వెళ్లే క్రమంలో విధిగా వెంట బట్టసంచులను తీసుకెళ్లాలని పర్యావరణానికి హాని కలిగించే సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను ప్రతి ఒక్కరు నిషేధించాలని ప్లాస్టిక్ కవర్లను వాడినట్లయితే జరిమానాలు విధించడం జరుగుతుందని సింగల్ యూస్ ప్లాస్టిక్ గ్లాసులను గాని కవర్లను పెద్దపల్లి పట్టణంలో పూర్తిగా నిషేధించడం జరిగిందని తెలిపారు 120 మైక్రాన్ల కన్నా ఎక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లని వాడాలని సూచించారు ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆకుల వెంకటేష్ సతీష్ జూనియర్ అసిస్టెంట్లు సురేందర రమాకాంత్ అనిల్ నరేష్ లక్ష్మీ నర్సయ్య సానిటరీ ఇన్స్పెక్టర్లు పులిపాక రాజు కంప్యూటర్ ఆపరేటర్ నవీన్ బిల్ కలెక్టర్ రాజయ్య మరియు మున్సిపల్ సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## జాతరకు అన్ని ఏర్పాట్లు చేసాం.

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 20/అక్షరం న్యూస్:

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని గోదావరి ఒడ్డున సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను మంగళవారం పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సందర్శించారు.ఈ సందర్భంగా జాతర కమిటీ నాయకులు అదనపు కలెక్టర్ ను స్వాగతించి, శాలువాతో సత్కరించారు.అలాగే గద్దెలపై ఉన్న అమ్మ వార్లను అదనపు కలెక్టర్ దర్శించుకున్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మినీ మేడారం గా పేరుగాంచిన పారిశ్రామిక ప్రాంతంలోని సమ్మక్క జాతర వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఎండోమెంట్ అధికారులకు జాతర కమిటీ సభ్యులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్,తహసిల్దార్ రమేష్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సుజాత,ఈ ఓ కాంతారెడ్డి, జాతర కమిటి శ్రేణులు శ్రీనివాసరెడ్డి,బంగారు రాజయ్య ,మోహన్ రెడ్డి, కనకయ్య,పారుపల్లి రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## మూడు పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత.

వరంగల్ జిల్లా /సంగెం /గీసుగొండ /ఫిబ్రవరి 20/అక్షరం న్యూస్.

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారగా గీసుగొండ గ్రామంలో దౌడు కొమురయ్య, మేకల ఐలయ్య, ఓదెల కొమురయ్య లు వేరువేరుగా గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గీసుకొండ గ్రామానికి చెందిన ముగ్గురు మంగళవారం మృతి చెందారు,విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆపద్బాంధవుడు ప్రజా సేవకుడు సామాజికవేత్త అల్లం బాలకిషోర్ రెడ్డి ఒక్కొక్కరికి 5000 చొప్పున మూడు కుటుంబాలకు 15 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు.ఇట్టి ఆర్థిక సహాయాన్ని అల్లం మర్రెడ్డి కాంగ్రెస్ గీసుకొండ మండల నాయకుల చేతుల మీదుగా వాళ్ల కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు సాయిలి ప్రభాకర్, ఎంపీటీసీ దౌడు భరత్, మాదాసి రాంబాబు, కందికొండ రాజకుమార్, కాంగ్రెస్ గీసుగొండ గ్రామ అధ్యక్షులు దౌడు ప్రవీణ్ కుమార్, యాకూబ్, క్రాంతి,రవి,మేకల మోహన్, దౌడు చంద్రు, దౌడు రవి, ఇనుముల అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

గోదావరిఖని ప్రతినిధి (అంతర్గాం మండలం) పెద్దపల్లి ఫిబ్రవరి 20 అక్షరం న్యూస్ :-

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని గోలివాడ గ్రామం గోదావరి నది తీరం ఒడ్డున వెలిసిన సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతర సందర్భంగా మంగళవారం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ సతీ సమేతంగా సమ్మక్క సారలమ్మ జాతర శిలాఫలకాన్ని ఆవిష్కరించి తేదీ 21-02-2024 నుండి 24-02-2024 వరకు జరుగు జాతర ఉత్సవాల ను ప్రారంభించారు.ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ వనదేవతలైన సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని దర్శనార్థం వచ్చే భక్తులకు ఆయురారో గ్యాలతో పాటు సుఖసంతోషాలు ప్రసాదించండి వనదేవతలకు మొక్కులు చెల్లించుకోవడం జరిగినది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కుంభమేళా లాగా జరిగే వనదేవతల జాతర నిజంగా చాలా ఆధ్యాత్మిక మైన జాతర అని సమ్మక్క సారలమ్మలను దర్శించు కోవడం అంటే ప్రకృతి మాత ఒడిలో సేద తీరి వారి ఆశీర్వచనాలు తీసుకోవడం లాంటిదని సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని సంబంధితఅధికారులకు కమిటీ వారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ తో పాటు,జాతర కమిటీ చైర్మన్,అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు,ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు పలు విభాగాల నాయకులు,కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన మహిళలను గుర్తించి ఆదాయ వనరులు కల్పించి లక్పతీ దీదీలుగా తయారు చేయాలి

### అదనపు డీఆర్డీఓ సునిత.

కరీంనగర్/సైదాపూర్,ఫిబ్రవరి20(అక్షరం న్యూస్):

అర్హులైన మహిళలను గుర్తించి ఆదాయ వనరులు కల్పించి లక్పతీ దీదీలుగా తయారు చేయాలని అదనపు డీఆర్డీఓ సునిత అన్నారు.మంగళవారం మండలంలోని స్త్రీశక్తి భవనంలోని సంతోషిమాత మండల సమాఖ్య కార్యాలయం లో సెర్ప్ సిబ్బంది వివోఏ లకు లక్పతి దీదీ కార్యక్రమం పై శిక్షణ డిపిఎం వంగ రవిందర్,ఎపిఎం లు తిరుపతి,కుమారస్వామి లు శిక్షణ ఇచ్చారు.శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ...గ్రామైఖ్య సంఘం పరిదిలో ఎనభై మంది మహిళలను గుర్తించి వారిని ఫెసిలిటేట్ చేస్తూ ట్రబుల్ షూటర్ గా,నైపుణ్యాలు కల్పించి పర్యవేక్షణ చేసే భాధ్యత రిసోర్స్ పర్సన్స్ చూడాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ ఉపాధి అవకాశాలు కల్పించి,ఆదాయ వనరులను పెంపొందించాలని,వారు చేసుకుంటున్న కార్యక్రమాలతో పాటు బహుళ ఉపాధి అవకాశాలు కల్పించాలని,వాల్యూ ఆడ్ చైన్ కార్యక్రమాలు చేపట్టేలా చూడాలని ఎన్ఆర్ఎల్ఎం,సెర్ప్ ద్వార అమలు పథకాలు వివరిస్తూ,డాక్యుమెంట్ రూపంలో రిపోర్ట్స్ తయారు చేస్తూ,గుర్తించిన మహిళలను రెండేళ్లలో లక్పతి దీదీలు గా తయారు చేయాలని,సేఫ్టీ సెక్యూరిటీ,సాంకేతికత వ్యవసాయ అనుబంధ ఎంటర్ ప్రైజేస్ వైపు ఆలోచన కల్పించాలని శిక్షణ కార్యక్రమం లో అన్నారు.నూతన అదనపు డీఆర్డీఓ సునిత కి సన్మానం చేశారు.ఇక్కడ ఎంఎస్ ప్రెసిడెంట్ రజిత,సిబిఓ తిరుపతి,సీసీ లు దేవేందర్,రమేశ్,పర్శరాములు,శ్రీనివాస్,రంజిత్,జమున రాజేశ్వరి,సిఓ కిశోర్,ఎంఎస్ఎ గీత వివోఏ లు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ లో గాయత్రి విద్యార్థులకు స్టేట్ ఫస్ట్ ర్యాంక్

పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 20 అక్షరం న్యూస్

ఇటీవల ట్రస్మా తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇంటర్ స్టేట్ ఒలంపియాడ్ 2024 లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన భూసారపు విక్షిత్ 8 వ తరగతి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ శిఫానా అంజుమ్ 9వ తరగతి మరియు కొమురవెల్లి కార్తీక్ 6వ తరగతి లు స్టేట్ సెకండ్ ర్యాంక్ మరియు 12 మంది స్టేట్ ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అభినందించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ రజనీ దేవి మీడియాతో మాట్లాడుతూ పిల్లలలో పోటీతత్వం పరీక్షల పట్ల అవగాహన విషయ పరిజ్ఞానం పెంపొందించాలనే ఆలోచనతో విద్యార్థులు ఒలంపియాడ్ పరీక్షలు రాసేలా ప్రోత్సహిస్తున్నామని అన్నారు ఈ పరీక్షల ద్వారా పిల్లలకు ఓఎంఆర్ షీట్ అంటే ఏమిటి వివరాలను అందులో ఎలా రాయాలి అలాగే పోటీ పరీక్షల్లో ఎలాంటి ప్రశ్నలు వస్తాయి జనరల్ నాలెడ్జ్ రీజనింగ్ మరియు మెంటల్ ఎబిలిటీ విషయాల మీద పిల్లలకు ఒక అవగాహన వచ్చి భవిష్యత్ లో ఉండే పోటీని తట్టుకోవాలంటే మనం ఇంకా ఎంత కృషి చేయాలి మరియు వివిధ విషయాల పట్ల మనకున్న జ్ఞానం స్థాయిని తెలుసుకొని ఒక అంచనాకు వచ్చే అవకాశం ఉందన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థినీ విద్యార్థులకి సర్టిఫికెట్లు అందజేసి విద్యార్థులను ప్రోత్సహించిన టీచర్స్ రజియుద్దీన్ నాసియాలను అభినందించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ పాల్గొన్నారు.

# వేములవాడలో ప్రభుత్వపరంగా అనాధ ఆశ్రమం ఏర్పాటు చేయాలి...!

## రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్ డిమాండ్.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 20 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ప్రాంతంలో అనాదుల ఆశ్రమం ప్రభుత్వపరంగా ఏర్పాటు చేయకపోవడం చాలా దురదృష్టకరం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి మొదలుకొని సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న కూడా గత 30 సంవత్సరాల నుంచి కూడా ఇక్కడ ఒక అనాధ ఆశ్రమం ఏర్పాటు చేయకపోవడం పాలకుల చిత్తశుద్ధి ఎలా ఉంది అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో గౌరవనీయులు ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవ తీసుకొని అనాథుల ఆశ్రమం ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని సిపిఎం పార్టీ పక్షాన విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.ఎందుకంటే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడకు నిత్యం భక్తులు వస్తున్న తరుణంలో ఎంతోమంది మన దేవాలయ పరిసర ప్రాంతాలలో వారి వారి కుటుంబాల్లో ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, కుటుంబ కలహాల కారణం రీత్యా, మానసికంగా కుంగి కుటుంబాలకు దూరమై దేవాలయ ప్రాంతంలో ఎంతోమంది అభాగ్యులను మనం చూస్తున్నాం, వారికి నా అనే వాళ్లు ఆదుకోలేక, ఇటు ప్రభుత్వ పరంగా ఆదుకోలేక దిక్కుతోచని స్థితిలో నిరాసులై వీధుల వెంబడ, దుకాణాల ముందు చలి అనక, వానఅనక దిక్కుతోచని స్థితిలో జీవనం వెల్ల తీస్తున్నారు. దిక్కులేని వారికి దేవుడే దిక్కు అన్నట్టు, ఈ ప్రభుత్వం వారి పాలిట పెద్దదిక్కై మానవత్వం కోణంలో ఆలోచించి ఈ ప్రభుత్వం పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయిస్తుంది కాబట్టి, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడలో అనాధాశ్రమం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. కాబట్టి ఈ ప్రభుత్వం చొరవ తీసుకొని సాధ్యమైనంత త్వరలో అనాధ ఆశ్రమం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా జిల్లా సిపిఎం పార్టీ పక్షాన విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

## నర్సంపేట ఏసీపీ,మున్సిపల్ కమిషనర్లను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ ఫిబ్రవరి 20 అక్షరం న్యూస్/**
నర్సంపేటకు ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన కిరణ్ కుమార్,మున్సిపాలిటీ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ ని కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.నర్సంపేట పట్టణ శాంతి భద్రతలు మరియు అభివృద్ధిలో మా సహకారం మీకు ఎల్లవేళలా ఉంటుందని పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, కౌన్సిలర్ ఓర్సు అంజలి అధికారులతో అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు మసూద్ బేగ్ పట్టణ అధికార ప్రతినిధి గుంటి వీర ప్రకాష్ మాజీ వార్డ్ నెంబర్లు మెరుగు సాంబయ్య గాజుల రమేష్ పట్టణ ప్రచార కార్యదర్శి జన్ను మురళి పట్టణ ఉపాధ్యక్షులు దూడల సాంబయ్య కొలువుల వెంకటేశ్వర్లు పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకన్న పట్టణ ఓబీసీ కార్యదర్శి నాడెం నాగేశ్వర్, ఆడెపు రమా ఇస్లావత్ పద్మ బాయ్ బాణాల ప్రసన్న అమల దేశీ లక్ష్మి గునిగంటి సునీత 1 డివిజన్ అధ్యక్షులు లాకర్స్ రమేష్3 డివిజన్ అధ్యక్షులు బీరం భరత్ రెడ్డి 5 డివిజన్ అధ్యక్షులు పొన్నం నరసింహారెడ్డి8 డివిజన్ అధ్యక్షులు గిరి గాని రమేష్ అయూబ్ ఖాన్13 డివిజన్ ఇంచార్జ్ శ్రీరామోజు మురళి బైరి మురళి దేశీ సాయి పటేల్ అప్పల శ్రీకాంత్ కొప్పుల అశోక్ గుర్రం వెంకన్న అన్నం రాజు సర్వర్ మియా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకను వెలికితీసేందుకే ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్....!

**వేములవాడ లో ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ విజయవంతం.**
**టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాన్ని ఆవిష్కరించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, మరియు ఉపాధ్యాయులు.**
**ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 20 (అక్షరం న్యూస్):**
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19,20 తేదీల్లో నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ మొదటి రోజు సిరిసిల్ల నియోజక వర్గంలో రెండవ రోజు వేములవాడ నియోజకవర్గ పరిధిలో నిర్వహించగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పరిక్ష వ్రాసి విజయవంతం చేశారు . ఈ పరీక్ష గత 10 సంవత్సరాలుగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యారంగంలో నిష్ణాతులైన వారిచే ప్రశ్నాపత్రం రూపొందించినట్లు పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ టాలెంట్ టెస్ట్ పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులతో మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్న వేళ ఎస్ఎఫ్ఐ నిర్వహించే టాలెంట్ టెస్ట్ విద్యార్థుల మెదళ్ళ మానసిక అభివృద్ధికి ఉత్ప్రేరకంగా ఉంటుందన్నారు. పదవ తరగతి విద్యార్థులు చదువుల్లో రాణించాలని, 10వ తరగతి ఉజ్వల భవిష్యత్తుకు తొలిమెట్టు అన్నారు. మండల స్థాయిలో జిల్లా స్థాయి లో రాణించిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంస పత్రాలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణు, మోహన్, ప్రవీణ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి 20 అక్షరం న్యూస్:**
మండల కేంద్రానికి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఓంకార్ యాదవ్ నీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చన్ని అందించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని రకాలుగా పోలీస్ శాఖ వారికి సహకరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సోన్నాయిటెంకం శివరామకృష్ణ, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మేడి అశోక్ గౌడ్, ఎనగంటి రవి, గీసా రాజయ్య, ఆషాడపు సురేష్, తాండ్ర సురేష్, సోన్నాయిటెంకం ప్రేమ్ సాగర్, బంటి, భూషణవేణ సతీష్ పాల్గొన్నారు

## ఆర్థిక అక్షరాస్యత.. మహిళలకు అండదండ.

**జ్యోతి నగర్ ఫిబ్రవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా రామగుండం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ లో విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా సాధికారిక కోఆర్డినేటర్ దయా అరుణ మరియు ఫైనాన్షియల్ లిట్రసి ఎస్ సంధ్య రాణి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ లను ఉద్దేశించి మహిళలకు ఆర్థిక ద్రవ్యోల్బణం గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల పథకాల పైన అవగాహన కల్పిస్తూ వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే బాలికల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. సఖి సేవలో, అంగన్వాడి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ , ఏపిఎం సవ్య, మహిళ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు యూనియన్ ఆధ్వర్యంలో బాబర్ సలీం పాషాకు ఘనంగా సత్కారం

**జ్యోతి నగర్ ఫిబ్రవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్ టి పి సి టౌన్ షిప్ లోని గుర్తింపు యూనియన్ కార్యాలయంలో ఐఎన్టీయూసీ అనుబంధ ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్ టి పి సి జాతీయ ద్వైపాక్షిక కమిటీ సభ్యుడు యూనియన్ సెక్రటరీ జనరల్ బాబర్ సలీం పాషా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఘనంగా సన్మానించారు. అన్ని మతాల వారితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబర్ సలీం భాషను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటస్వామి ప్రధాన కార్యదర్శి బండారి కనకయ్య నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులతో పాటు కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బాబర్ సలీం భాషను ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాల తో సత్కరించారు. ఈ సందర్భంగా బాబర్ సలీం భాష పెద్ద కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ కార్మికుల కోసమే తన జీవితం అంకితం చేస్తున్నానని అన్నారు. ఉద్యోగులు కాంట్రాక్టు కార్మికులు ఐక్యతతో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరెపల్లి రాజేశ్వర్ కందుల స్వామి కొలిపాక మల్లయ్య వేముల కృష్ణయ్య సంధినేని గోపాల్ రావు ఎం శ్రీనివాస్ పెనుగొండ శ్రీనివాస్ రమేష్ బాణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## మేడారం ప్రత్యేక బస్సులను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 20 :**
ప్రయాణికుల సౌకర్యం కోసం ఆర్టీసీ ప్రవేశపెడుతున్న పలు సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులు జెడ్పిటిసి బొల్లం అజయ్,ఎంపీపీ మేకల వరలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో మేడారం వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బస్సులను మంగళవారం ప్రారంభించారు,ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గతంలో కూడా రఘునాథపల్లి నుండి మేడారం వెళ్లేందుకు బస్సులను ఏర్పాటు చేశారని, ఈ సంవత్సరం కూడా మేడారంకు వెళ్లేందుకు బస్సులు ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఆర్టీసీ సేవలను వినియోగించుకుంటూ సురక్షిత ప్రయాణం చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, డిపో మేనేజర్ జోష్నా, ఆర్టీసీ సిబ్బంది కుర్ర సురేందర్ గౌడ్, నాయకులు యాదరాములు, కోళ్ల రవి గౌడ్, గాదె మహేందర్ రెడ్డి, మేకల నరేందర్, పేర్ని రవి,బిక్షపతి నాయక్, ముగ్గు జాలయ్య, తుమ్మలపల్లి సోమేశ్వర్, భక్తులు పాల్గొన్నారు

## ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్‌ను సన్మానించిన డిపెండెంట్ ఉద్యోగులు

**కారుణ్య నియామకాలకు కృషిచేసిన జనక్ ప్రసాద్.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 20/ అక్షరం న్యూస్:**
కారుణ్య నియామకాల పత్రాలను విటిసి శిక్షణ తరగతులను నిర్ణీత గడువులో జరగటానికి కృషి చేసిన ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ని సన్మానించిన నూతన డిపెండెంట్ ఉద్యోగులు. అనేక కారణాల వల్ల కారుణ్య నియామకాల ఉత్తర్వుల నియామక పత్రాల జాప్యం జరిగి నష్టానికి గురై ఈ నెల 7 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీద హైదరాబాద్ లో నియామక పత్రాల జారీ కి కృషి చేసి వారి విటిసి శిక్షణ కి కూడా జాప్యం జరుగుతున్న విషయం తెల్సిన వెంటనే వారి సమస్య ను సంబంధిత విటిసి అధికారి కి తెలియ చేసి విటిసి జాప్యం వల్ల నిర్ణీత గడువులో 190 మాస్టర్ లు పూర్తి కావని అనేక కారణాల వల్ల ఇప్పటికే వారు 2-3 నెలల సమయం వృదా అయిందని వారికి వెంటనే వి టి సి శిక్షణ పూర్తి చేయాలని డిమాండ్ చేయగా వారికి వెంటనే వి టి సి శిక్షణ మొదలు పెట్టారు దీనికి కృషి చేసిన ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కి వారు కృతజ్ఞత తో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నరసింహ రెడ్డి,ధర్మపురి, లక్ష్మీపతి గౌడ్,సదానందం,నరేందర్,వికాస్ కుమార్ యాదవ్,పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ చేసిన వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 20 (అక్షరంన్యూస్)**
వైరా మండలం సిరిపురం కే జి ఉన్నత పాఠశాల విద్యార్థులకు (గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్)యస్ కె లతీఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ మరియు పెన్నులను అందించారు. వీటిని వైరా సబ్ ఇన్స్పెక్టర్ ఏ. వంశీ క్రిష్ణా భగ్యరాజ్ చేతుల మీదుగా అందించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ గర్భిణీలకు ఉచిత ఆటో ప్రయాణంతోపాటు విద్యార్థులకు పేర్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సందర్భంగా ఆయనను ఎస్ఐ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎస్సైని వారు శాలువాలు పూలమాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్య కుమారి, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు యమ్ డి ముజీబ్, పద్మావతి, సురేష్, ఉప్పెంద్రయ్య, వస్త్రం, వెంకటేశ్వరరావు, బోగ్గుల శ్రీనివాస్ రెడ్డి,అమరం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయ 13 రోజుల హుండీ ఆదాయం...!

**1కోటి,77లక్షల,74 వెయిల,752రూపాయిలు.**
**బంగారం బీ283 గ్రాముల,100 మిల్లిగ్రాములు.**
**వెండి:11కిలోల,300గ్రాముల,000 మిల్లిగ్రాములు.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 20 (అక్షరం న్యూస్):**
ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం రోజున 13 రోజుల హుండీ లెక్కింపు కార్యక్రమంలో రాజన్న ఆలయానికి ఆదాయం గాను 1కోటి,77లక్షల,74 వెయిల,752రూపాయిలు.బంగారం బీ283 గ్రాముల,100 మిల్లిగ్రాములు.వెండి:11కిలోల,300గ్రాముల,000 మిల్లిగ్రాములు. ఇట్టి లెక్కింపు కార్యక్రమం ఆలయ ఓపెన్ స్లాబ్‌లో లెక్కించడం జరిగింది ఈ కార్యక్రమంలోఆలయ ఈఓ డి.కృష్ణప్రసాద్ ,కరీంనగర్ అసిస్టెంట్ ఏసి ఆఫీస్ సత్యనారాయణ పర్యవేక్షణలో ఏ ఈ ఓ ఎస్.హరికిషన్,జయకుమారి,బి.శ్రీనివాస్,పి.నవీన్ మరియు ఆలయ ఉద్యోగులు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులతో పాటుగా శ్రీ రాజ రాజేశ్వర సేవాసమితి వారు పాల్గొన్నారు.

## తోటి డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 20 అక్షరం న్యూస్:**
ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 కు చెందిన ప్రైవేట్ డ్రైవర్ లక్కాకుల శ్రీనివాస్ ఇటీవల మృతిచెందగా మంగళవారం అధికారులు,సూపరవైజర్లు, కార్మికులు, తోటి కోటి డ్రైవర్లు తమ వంతుగా ఆర్థిక సహాయం అందించారు. రూ.50వేలు జమచేసి పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఈ ఫిక్స్ డిపాజిట్ పత్రాన్ని ఆదివారం పేట గ్రామంలో వారి కుటుంబ సభ్యులకు అందజేసి, తమ ఉదారతను చాటారు. ఈ కార్యక్రమంలో తోటి డ్రైవర్లు మిల్కూరి శ్రీనివాస్, తాళ్లపల్లి సంతోష్,గుర్రాల అశోక్, పోస్ట్ మెన్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన సైదా బాబు..

ఖమ్మం జిల్లా / ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 20 /అక్షరంన్యూస్ :
వి.వెంకటాయ పాలెం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గా రావూరి సైదాబాబు వైస్ చైర్మన్ గా రావెళ్ళ శ్రీనివాసరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సదర్భంగా చైర్మన్ రావూరి సైదా బాబు రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత మార్కెటింగ్ శాఖా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావుని మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,ప్రజలు నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని రైతులతో మమేకం అవ్వాలని వారి సమస్యలను తీర్చడంలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చావా నారాయణరావు మిక్కిలినేని నరేందర్,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోట్ల వీరేందర్,నల్లమల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసిపి తిరుపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ నేతలు

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ ఫిబ్రవరి 20 /అక్షరం న్యూస్ /: ఖమ్మం రూరల్ మండలంనూతన ఏసిపి తిరుపతి రెడ్డిని సత్యనారాయణపురంలోని కార్యాలయంలో సిపిఐ నేతలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసీపీని కలిసిన వారిలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు తదితరులు ఉన్నారు

## టీజీఓ పగ్గాలు ఏలూరికి...

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 20 అక్షరం న్యూస్ :/
తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీఓ ) రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా ఏలూరి శ్రీనివాస రావు ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ అసోసియేట్ ప్రెసిడెంట్ గా శ్యామ్ ట్రెజరర్ గా ఉపేందర్ రెడ్డి ఎంపికయ్యారు. అధ్యక్షుడితో పాటు మొత్తం ఏడుగురు కార్యవర్గ సభ్యులును ఎన్నుకున్న ఈ కార్యక్రమంలో వివిధ డిపార్ట్మెంట్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గ సభ్యులతో పాటు 200 మంది గెజిటెడ్ అధికార సంఘాల జిల్లా కార్యవర్గ సభ్యులు పలువురు గెజిటెడ్ అధికారులు పాల్గొని ఏలూరి ని ఘనంగా సన్మానించారు.నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కమిటీకి టిజీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి అసోసియేట్ ప్రెసిడెంట్ రమేష్ వాసిరెడ్డి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ హరికిషన్ తదితరులు జిల్లా నుండి పాల్గొన్నారు.

## ఖురాన్ పూర్తి చేసిన పిల్లలను అభినందించిన అహ్లె సున్నత్ వల్ జమాత్ వెల్ఫేర్ ప్రెసిడెంట్ రబ్బాని..

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 20 /అక్షరం న్యూస్ : మంగళవారం ముస్లిం మైనార్టీ స్కూల్ ప్రిన్సిపల్ రమేష్ ఆధ్వర్యంలో అహ్లె సున్నత్వల్ జమాత్ అధ్యక్షుడు రబ్బాని ని ముస్లిం మైనార్టీ స్కూల్ కి ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు.. ముస్లిం మైనార్టీ స్కూల్లో 13 మంది పిల్లలు కురాన్ పూర్తి చేసి నందున మైనార్టీ స్కూల్ యాజమాన్యం వాళ్లు హదియా కార్యక్రమం నిర్వహించారు.. ముస్లిం మైనార్టీ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ ఆహ్వానం మేరకు అహ్లె సున్నత్వల్ జమాత్ అధ్యక్షులు రబ్బాని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కురాన్ పూర్తి చేసిన 13 మంది పిల్లలకు అహ్లె సున్నత్వల్ జమాత్ అధ్యక్షుడు రబ్బాని పుస్తకాలు పెన్నులు పిల్లలకు బహుమతి ఇచ్చారు. రబ్బాని మాట్లాడుతూ పిల్లలు ఎంతో ఎత్తుకు ఎదిగి చదువుతోపాటు అన్ని రంగాలు ముందుకు సాగాలని మీ తల్లిదండ్రులకు సమాజానికి గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమం అనంతరం అహ్లె సున్నత్వల్ జమాత్ ప్రెసిడెంట్ రబ్బాని నీ ప్రిన్సిపాల్ రమేష్ శాలువాతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఇబ్రహీం ప్రధాన కార్యదర్శి సర్వర్ మియా తదితరులు పాల్గొన్నారు..

# మణికొండ కౌన్సిల్ అవిశ్వాస తీర్మానం నెగ్గెనా వీగేనా

- ఎవరి తోచిన విధంగా ఎత్తుకు పై ఎత్తు
- కౌన్సిల్ అవిశ్వాస తీర్మానం వీగిపోయేలా పావులు కదుపుతున్న నాయకులు
- అవిశ్వాసం నెగ్గే విధంగా పావులు కదుపుతున్న మరో వర్గం

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 19/ అక్షరం న్యూస్ : కాంగ్రెస్ పార్టీకి చెందిన కస్తూరి నరేందర్ చైర్మన్ పై ఒంటెద్దు పోకడలకు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టారు. అందుకుగాను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆమోదించి ఈ నెల 22 న ముహూర్తం ఖరారు చేశారు. దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న కుటుంబానికి చెందిన కస్తూరి నరేందర్ అంచలంచెలుగా ఎదుగుతూ రాజేంద్రనగర్ అసెంబ్లీకి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన రాజకీయ అనుభవంతో తనదైన శైలిలో కౌన్సిల్ అవిశ్వాస తీర్మానం ఎదుర్కోవడానికి ఎత్తుకు పై ఎత్తు వేస్తున్నారు. తనతో సహా 8 మంది కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కాకుండా అందులో భాగంగా గోవా పర్యటనకు కలసి కట్టుగా వెళ్లారని, పర్యవసానంగా కనీసం 13 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానంకు హాజరు కావలసి ఉండగా అట్టి సంఖ్య కౌన్సిలర్లు హాజరు కాకుండా చేసి, ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని ఏకంగా విచ్ఛిన్నం చేయడానికి ఏర్పాట్లు చేశారని విశ్వసనీయ సమాచారం, ఇందుకు ప్రత్యర్థి వర్గం వారు తమ జట్టు సంఖ్య 10 మంది కౌన్సిలర్లు తగ్గకుండా ఉండేందుకు నానా యాతనాలు పడుతూ రోజుకొక స్థలంలో విడిది ఏర్పాటు చేసుకుంటు తటస్థంగా ఉన్న ఇద్దరిని సర్దుబాటు చేసుకొని, చైర్మన్ తో పాటు విడిదిలో ఉన్న వారిలో ఒక్కరినైన తమ వైపు లాగడానికి శత విధాల ప్రయత్నాలను ముమ్మరం గావిస్తూ ఊహించని పరిణామాలు చోటు చేసుకునే విధంగా అవిశ్వాసాన్ని నెగ్గించుకునే ప్రయత్నంలో ఉన్నారని అంతర్గత సమాచారం.

## కబ్జాలకు పాల్పడితే చర్యలే : బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 20/ అక్షరం న్యూస్ : కబ్జాలు చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర తెలిపారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సికిందర్ గూడ సర్వేనెంబర్ 14, 15, 16 లలో నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ ఏర్పాటు చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, టౌన్ ప్లానింగ్ అధికారులు, భారీ పోలీసు బందోబస్తుతో అక్రమ వెంచర్ పై కూల్చివేతలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేఎంసీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ఎవ్వరు వెంచర్ ఏర్పాటు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధన మేరకు అక్రమ వెంచర్లు ఫ్లాట్లు విగ్రహాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతులు తీసుకున్న తర్వాతనే వెంచర్ చేయాలన్నారు.

అక్రమ వెంచర్లపై తమకు సమాచారం ఇవ్వాలని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## కాంగ్రెస్ లోకి టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 20/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ముఖ్య అనుచరుడు ఎల్లారెడ్డి పట్టణకేంద్రానికి చెం దిన న్యాయవాది నాగం సాయిబాబా ఎల్లా రెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ సమక్షంలో కాం గ్రెస్ పార్టీలోకి చేరారు మంగళవారం ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మ దన్ మోహన్ ఆయనకు కాంగ్రెస్ పార్టీ కం డువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు ఈ కార్యక్రమంలో నాగం శంకరయ్య సయ్యద్ ఆరిఫ్ ముదస్సిర్ ఖాన్ తదితరు లు ఉన్నారు..

## నేడు జ్యోతిర్లింగాల మహా పడిపూజ

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 20/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి లో ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమం బుధవారం ఉదయం ఎంఎల్ఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించనున్నట్లు వట్టినాగులపల్లి మాజీ ఎంపిటిసి నాగేష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ పరమశివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్క భక్తుడు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 20/ అక్షరం న్యూస్ : జిపిఎల్ కనెక్షన్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వికారాబాద్ జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మంత్రి శ్రీధర్ బాబులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు తలారి ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ ఆమున్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన వెంకటరెడ్డి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 20/ అక్షరం న్యూస్ :
రాజేంద్ర నగర్ ఆర్డీవో గా వెంకట్ రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆర్డీవోగా పనిచేసిన మల్లయ్య బదిలీపై సిరిసిల్ల కోల్ మైన్ లిమిటెడ్ కు బదిలీ కావడంతో వెంకట్‌రెడ్డి బాధ్యతలను తీసుకున్నారు. మల్లయ్య బదిలీ అయిన తర్వాత ప్రభుత్వం మొదటగా వెంకట ఉపేందర్ రెడ్డిని ఆర్డీఓగా నియమించింది. ఆయన బాధ్యతలు తీసుకోకముందే వెంకట్ రెడ్డిని నియమిస్తూ తిరిగి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయన మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అయితే వెంకట్రెడ్డి గతంలో భువనగిరి ఆర్ డి వో గా పనిచేశారు. అనంతరం వెంకటరెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## రాజ్యసభ కి ఎన్నికైన అనిల్ కుమార్ యాదవ్ ని అభినందించి సన్మానించిన డాక్టర్ లోకేష్ యాదవ్

ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 20 (అక్షరంన్యూస్)
రాజ్యసభ (ఎంపి) అభ్యర్థి గా ఏకగ్రీవంగా ఎన్నికై నియామిక పత్రాన్ని తీసుకున్న సందర్భంగా అసెంబ్లీలో అనిల్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆయన కి పూలమాలలు వేసి, శాలువా కప్పి హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు టి పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ %ఉ% స్ట్రాటజీ కమిటీ మెంబర్ డాక్టర్ లోకేష్ యాదవ్ తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీడ్కోలు కార్యక్రమం

కొడకండ్ల, ఫిబ్రవరి20(అక్షరం న్యూస్):ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడకండ్లలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశం కళాశాల ప్రిన్సిపల్ చాగంటి శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వి.బాబురావు రిటైర్డ్ జూనియర్ లెక్చరర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శ్రీధర్ల ధర్మేంద్ర హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల దేవరుప్పుల ప్రిన్సిపాల్ రాపోలు ప్రభాకర్ హాజరవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి వి. బాబు రావు,శ్రీధర్ల ధర్మేంద్ర మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య విద్యార్థులకు చాలా కీలకమైనదని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత విద్యతోపాటు ఉచిత పుస్తకాలు,ఎన్ఎస్ఎస్ యూనిట్, కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తూ జిల్లాలోనే ఉత్తమ ఫలితాలను ప్రభుత్వ జూనియర్ కళాశాల అందిస్తున్నదని అన్నారు. అందుకే ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో అడ్మిషన్లు తీసుకొని,నిష్ణాతులైన అధ్యాపకుల బోధనలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 28 నుంచి ప్రథమ,ద్వితీయ సంవత్సర విద్యార్థులకు పరీక్షలు నిర్వహింప బడుతున్నాయని విద్యార్థులందరూ ఆత్మస్థైర్యంతో చదువుకొని పరీక్షలు బాగా రాసి కళాశాలకు మరియు కొడకండ్ల మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందించారు. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలతో, విద్యార్థుల డాన్సులతో కళాశాల కళను సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,ఆఫీస్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పన్నుల విధింపులో అక్రమాలు : కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 20/ అక్షరం న్యూస్ : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పారిశ్రామిక వాడలో పన్నుల విధింపులో అక్రమాలు జరుగుతున్నాయని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీహెచ్ ఎంసీ పరిధిలోని రెవెన్యూ విభాగం అధికారుల పనితీరు సరిగా లేదన్నారు. పెద్ద ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థల యొక్క ప్లింత్ ఏరియాను బట్టీ కాకుండా ఇష్టానుసారంగా వేయడం జరుగుతుందని మండిపడ్డారు. కాటేదాన్ పరిశ్రమల వాడలో అంకిత్ ఫుడ్స్, బాదం ఫుడ్స్, రవి ఫుడ్స్, పయల్ ఫుడ్స్ పరిశ్రమల యొక్క ట్యాక్స్ అసిస్మెంట్ విధానంలో చాలా తేడాలు వున్నాయని, సరైన సమయంలో రివైస్ చేయకుండా, టాక్స్ ఇన్స్పెక్టర్లలు మామూలు టాక్స్ వేయడం జరుగుతుందని తెలియచేశారు. ఇంజనీర్ సెక్షన్ లో పెండింగ్ వున్న కాట్రాక్టర్ బిల్స్ సకాలంలో విడుదల చేయాలని మేయర్ ను కోరారు.

# ఔటర్ రింగు పై కారు బీభత్సం

**ఒకరు మృతి, నలుగురికి తీవ్రంగా గాయాలు**

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 20/ అక్షరం న్యూస్ : ఔటర్‌రింగు రోడ్డుపై కారు భీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో నలుగురికి తీవ్రగాయాలపాలయ్యారు. ఈ సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఔటర్ రింగ్ రోడ్డుపై నుంచి కారు అదుపు తప్పి కింద పడింది. అవుటర్ రింగ్ రోడ్డు పై నుండి అత్యంత వేగంగా అటవీ ప్రాంతంలోకి దూసుకెళ్లింది. కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు సభ్యుల్లో ఒకరు మృతి చెందగా, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. కారు ప్రమాదానికి అతివేగమే కారణమని ఘటన స్థలంలో ఉన్న వారు తెలుపుతున్నారు. గచ్చిబౌలి నుండి శంషాబాద్ వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 20/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మైలార్దేవపల్లి డివిజన్, మైలార్దేవపల్లి, బృందావన్ కాలనీలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మున్సిపల్, జలమండలి, విద్యుత్ అధికారులతో కలిసి పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని వివరించారు. కాలనీలో సీసీ రోడ్స్, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్స్ పై స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచనలు చేస్తూ వెంటనే బస్తీలోని సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు ప్రేమ్ గౌడ్, యూత్ ప్రెసిడెంట్ రఘు యాదవ్, సరికొండ వెంకటేష్ రాము యాదవ్, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి , శీను గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో స్వయం పరిపాలనదినోత్సవం

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ ఫిబ్రవరి 20/ అక్షరం న్యూస్: మాచాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మంగళ వారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులుపాఠాలనుబోధించారు హెడ్మాస్టర్ గా పి శైలజ ఉపాధ్యా యురాలుగా కే ప్రవల్లిక నిఖిల అనురాధ మనోజ్ఞ ఉపాధ్యాయులుగా హరీష్ దినేష్ గోపీచంద్ శివ ప్రశాంత్ పి ఈ టి గా శ్రావణి ఓ ఎస్ గా రాఘవేందర్ వ్యవహరించారు ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ ఎన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్వయం పరిపా లన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ పాత్ర వహించి మిగతా విద్యార్థులకు పాఠా లు బోధించడం జరిగిందని దీనివల్ల నిజజీ వితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనె స్వీయ అనుభవం విద్యార్థుల కు స్వయంగా తెలుస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయు లు ఎంఏ ముఖిద్ గోవింద్ గౌడ్ మాన్య గం గాధర్ గౌడ్ కులకర్ణి మాధురి నరసింహారా జు పవన్ తదితరులు పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు

# 26న పొత్కపల్లి సింగిల్ విండో చైర్మన్ పై అవిశ్వాసం చైర్మన్ పీఠంపై ముగ్గురికి పోటీ

**చివరికి చైర్మన్ పీఠం ఎవరికో!**




ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 20(అక్షరం న్యూస్)

ఈనెల 7వ తేదీన పదిమంది సింగిల్ విండో డైరెక్టర్లు కలిసి పొత్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వైస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని జిల్లా డిప్యూటీ రిజిస్టర్ రామ్మోహన్ కు సంతకాలతో కూడిన తీర్మానాన్ని అందజేసిన కాంగ్రెస్ డైరెక్టర్లు అప్పటినుండి క్యాంపులోకి వెళ్లిపోయిన డైరెక్టర్లు చైర్మన్ పదవి పై ఉత్కంఠ రేపుతున్న విషయాలు బయటపడుతున్నాయి చైర్మన్ పీఠంపై ముగ్గురు పోటీ పడుతున్నట్లు సమాచారం ఆ ముగ్గురు ఎవరు అనేది ఈనెల 26న ఎవర్ని వరించబోతుందోనన్న విషయంపై మండలంలో ఉత్కంఠ లేపుతుంది మొదట ఇద్దరితోటే మొదలైన చైర్మన్ పదవి పోటీ మూడో వ్యక్తి రావటంతో ఆశపడిన వాళ్ల నోట్లో ఎలుక్కాయ పడ్డట్టు అయిందని కొందరు చర్చించుకుంటున్నారు కొంతమంది డైరెక్టర్లు చైర్మన్ పదవి కాలం ఒక సంవత్సరం ఉండడం వలన భవిష్యత్తులో సర్పంచ్ కి పోటీ చేసే అవకాశం కోల్పోతున్నామని తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారా? ఏది ఏమైనా ఈ యొక్క సంవత్సరం కోసం ఇలా చేయడం సరికాదేమోనని కొంతమంది డైరెక్టర్లు మదన పడుతున్నారా? ఏదేమైనా 26న చైర్మన్ వైస్ చైర్మన్ ఎవరిని వరించబోతుందో అని పలువురు చర్చించుకుంటున్నారు

# ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవ లను అందించాలి

- నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు: ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే: మదన్ మోహన్
- ఫిర్యాదులు వస్తున్నాయంటూ సూపరిం టెండెంట్ రవీంద్ర మోహన్ పై తీవ్ర ఆగ్రహం

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 20/అక్షరం న్యూస్: ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రో గులకు మెరుగైన సేవలను అందించాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని ప్రభుత్వాసుపత్రి సిబ్బందిపై అనేక ఫి ర్యాదులు వస్తున్నాయంటూ ఆసుపత్రి సూ పరింటెండెంట్ రవీంద్ర మోహన్ పై స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు మంగళవారం ఆయన ప్రభుత్వ ఆ సుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు తని ఖీ సందర్భంగా ఐసియు చికిత్స విభాగాల ను రిజిస్టర్ లను పరిశీలించి ఆసుపత్రి సిబ్బందిపై అనేక ఫిర్యాదులు వస్తున్నా యంటూ తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేశారు ఆసుప త్రిలో పనిచేసే డాక్టర్లు సిబ్బంది సమయపా లన పాటించకుండా ఇష్టానుసారంగా తమ విధులను నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వ చ్చిందని ఎవరైనా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన ఘాటుగా హెచ్చ రించారు పేద ప్రజల కోసమే ప్రభుత్వ ఆసు పత్రులు పనిచేస్తున్నాయని వారికి నాణ్య మైన సేవలను అందించకుంటే ఎంతటి వా రైనా సహించేది లేదని హెచ్చరించారు సి బ్బంది కొరత వల్ల ఆసుపత్రికి వచ్చే రోగుల కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాల నే ఉద్దేశంతో వెంటనే డిఎంహెచ్ఓ కు ఫోన్ చేసి తక్షణమే ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది ని భర్తీ చేయాలని సూచించారు ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్న ల క్ష్మణ్ షేక్ గయాజుద్దీన్ కురుమ సాయిబా బా సయ్యద్ అరిఫ్ శేకావత్ అలి శంకర్ త దితరులు పాల్గొన్నారు

# 1990-91పదవ తరగతి పూర్వవిద్యార్థుల మూడవ ఆత్మీయ సమ్మేళనం

- ఏకగ్రీవంగ నూతన కార్యవర్గ ఎన్నిక
- కట్టా నర్సింహకు ఆర్థిక సహాయం అందజేసిన మిత్రులు

కొడకండ్ల,ఫిబ్రవరి20(అక్షరం న్యూస్):జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ లో 1990-91లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున మూడవ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు.దానిలో భాగంగా ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా మహమ్మద్ సర్వర్ పాషా, ఉపాధ్యక్షులుగా ఏ.సుధాకర్,యు. సరిత,ప్రధాన కార్యదర్శిగా ఎమ్.జ్యోతి,కోశాధికారిగా నవీన్, సహాయ కార్యదర్శిగా డి. సోమయ్య ను మరియు కమిటీ మెంబర్ లు గా తదితరులను ఎన్నుకున్నారు.ఈ కమిటీ మెంబర్ లు మరియు గ్రూపు సభ్యులు అందరి అంగీకారం ప్రకారం ఈ గ్రూపులో ఉన్న పేద మిత్రుల శుభకార్యాలకు 3000 మరియు అశుభ కార్యాలకు6000 రూపాయలను ఇచ్చే విధంగా అంగీకారం తెలుపుకున్నారు.దీనిలో భాగంగా వారి మిత్రుడు కట్టా నరసింహా తండ్రి కొన్ని రోజుల క్రితం మరణించగా ఆయనకు 10,900 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం అధ్యక్షుడు సర్వర్ పాషా మాట్లాడుతూ ప్రతీ మిత్రుని మంచి,చెడులలో పాలుపంచుకుంటు మనమందరం ఒక కుటుంబాల మెలుగుతూ అందరికి ఆదర్శంగా ఉండాలని మిత్రులను కోరారు.

# సైబర్ నేరాలపై అవగాహన అవసరం

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ ఫిబ్రవరి 20/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల లో మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యం లో విద్యార్థులకు మానవ అక్రమ రవాణా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల నెరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల కు సూచించారు సెల్ఫోన్ వల్ల కలిగే అన ర్థాల గురించి వివరించారు ఆకతాయిల ద్వారా ఎలాంటి ఇబ్బంది ఎదురైనా 100కు డయల్ చేయాలని సూచించారు విద్యార్థి నిలు మార్ఫింగ్ ఫోటోలు వీడియోలు ఆన్లై న్ చాటింగ్ లో మోసాలకు గురవుతున్నా రని మోస గాళ్ళ బారిన పడకుండా తీసుకో వలసిన జాగ్రత్తలను వివరించారు ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు ఎన్నో రకాలు గా దోచుకుంటున్నారని ప్రజలు అప్రమత్తం గా ఉండాలని సూచించారు ఆకర్షణీయ ఆ ఫర్ల వలవేసి సైబర్ నేరగాళ్లు మోసగిస్తున్నారని విద్యార్థులు వారి బారిన పడకుం డా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదలతో కష్ట పడి చదువుకొని తల్లిదండ్రులకు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచిం చారు ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ వెంకటే శం షీ టీం సిబ్బంది రవి సాయిలు శ్రీనివాస్ సుప్రజ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను మర్యాదపూర్వం కలిసిన ప్రాథమిక సహకార సంఘం చైర్మన్, వైస్ చైర్మన్..

ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 20 (అక్షరంన్యూస్)

ఖమ్మం:రఘునాథపాలెం మండలం వి.వెంకటాయ పాలెం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గా రావూరి శైదాబాబు,వైస్ చైర్మన్ గా రావెళ్ళ శ్రీనివాసరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సదర్భంగా చైర్మన్ రావూరి సైదా బాబు రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,ప్రజలు నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని, రైతులలో మమేకం అవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చావా నారాయణరావు, మిక్కిలినేని నరేందర్,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోట్ల వీరేందర్,నల్లమల ఆనంద్ తదితర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ గురై చైల్పూరి రాజేశం 53 అనే రైతు మృతి

వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:- ఎండపల్లి మండలంలోని సూరారం గ్రామంలో విద్యుత్ షాక్ గురై అదే గ్రామానికి చెందిన చైల్పూరి రాజేశం 53 అనే రైతు మంగళవారం మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రాజేశం తన వ్యవసాయ భూమిలో మొక్కజొన్న పంట వేయగా మొక్కజొన్న చేనులోకి అడివి పందుల బెడద ఎక్కువగా ఉండడంతో వాటి నుంచి పంటను రక్షించేందుకు మొక్కజొన్న పంట చుట్టూ జె వైరు చుట్టి ఒక కంచలాగా అమర్చి విద్యుత్ తీగతో కరెంటు కనెక్షన్ ఏర్పాటు చేశాడు. ప్రతిరోజు ఉదయం 6 గంటలకు వెళ్లి విద్యుత్ సరఫరాను తీసేసి మిగతా పనులు చేసుకునేవాడు. ఎప్పటిలాగా పంటకు సాగునీరు అందించేందుకు కోసం మంగళవారం ఉదయం 6 గంటలకు వెళ్ళిన రాజేశం తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు వెళ్లి చూడగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడని ,సంఘటన స్థలానికి ధర్మపురి సిఐ రామ్ నరసింహా రెడ్డి మరియు స్థానిక ఎస్సై ఉమా సాగర్ వెళ్లి పరిశీలించారు.మృతుని భార్య భాగ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

- ప్రధానోపాధ్యాయులు కల్యాణ శర్మ...
- విద్యార్థుల చేతిలో ఉన్న ఆయుధం చదువు ఒక్కటే - జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేక్ అబ్దుల్ బాసిత్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం/ ఫిబ్రవరి 20/ అక్షర న్యూస్ :

విద్యార్థి జీవితంలో పదవి తరగతి అతి ముఖ్యమైన మైలురాయి అని, కష్టంతో కాకుండా ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కూలిలైన్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్యాణ శర్మ అన్నారు.పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం పూట జరుగుతున్న ప్రత్యేక తరగతుల సందర్భంగా వారికి గౌరి వెంకటేశం పరీక్షల వరకు అల్పాహారం అందిస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో అన్న దానం మిన్న కాని అన్న దానం కన్నా విద్యా దానం మిన్న అని అలాంటి విద్యను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సహాయం చేస్తున్నందుకు అభినందించారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ విద్యార్థుల చేతిలో ఉన్న ఆయుధం చదువు ఒక్కటే అని దాని ద్వారా మనల్ని మనం ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని, మన చుట్టూ ఉన్న సమాజనికి కూడా సేవ చేయవచ్చు అని అన్నారు. దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరు భరత్, క్రాంతి రేఖా, సాల్వినీ, నాన్సీ, టీచర్లు ఊహా, అర్జున్, ఆజీమా బాను తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి...

- గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి మొగులప్ప...

బచ్చన్నపేట/ఫిబ్రవరి20/అక్షరం న్యూస్:

మహిళలు స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని గ్రామీణ అభివృద్ధి సంస్థ జనగామ జిల్లా అధికారి మొగులప్ప అన్నారు. మంగళవారం మండల సమైక్య భవనంలోని ఏపీఎం నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఫుడ్ మైక్రో ఎంటర్ప్రైజెస్ లబ్ధిదారులకు మూడు పాటు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుడ్ ప్రాసెసింగ్ లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఆహార పదార్థాల పరిశ్రమలు ఏ విధంగా స్థాపించాలి, ముడి సరుకులు ఎక్కడి నుంచి సేకరించాలి, లైసెన్స్ ఏ విధంగా పొందాలి, పెట్టుబడిని ఎక్కడ నుండి పొందాలి, ఆహార పదార్థాల తయారీలో తీసుకోవాల్సిన మెలకువలు, మౌలిక వసతులు తదితర విషయాల గురించి వివరించారు. మహిళలు మార్కెటింగ్ లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏలు, ఫుడ్ ప్రాసెసింగ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ దంపతులకు ఆత్మీయ సన్మానం

రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 20 అక్షరం న్యూస్:

మండలంలోని కల్వచర్ల గ్రామ సర్పంచ్ గంట పద్మ వెంకట రమణా రెడ్డి దంపతులను మంగళవారం రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ అవరణం లో గౌడ సంఘం సభ్యులు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. సర్పంచ్ హయాంలో ఆలయానికి చేసిన అభివృద్ధి పనులు తెలియజేస్తూ సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తు లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కాట రాజేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు ముత్యం సతీష్ గౌడ్, వీరవెని రాయమల్లు గౌడ్, బూరుగు భూమయ్య గౌడ్, కాట శంకర్ గౌడ్,విరవేని శ్రీనివాస్ గౌడ్, కాట మల్లయ్య గౌడ్,కాట రాజేందర్ గౌడ్, మల్యాల మోహన్ గౌడ్,మల్యాల గణపతి గౌడ్,బొల్లాపల్లి కృష్ణ గౌడ్,బూరుగు సదానందం గౌడ్, జవాజి శ్రీనివాస్ గౌడ్, తాటి సురేష్ గౌడ్,బొనగాని శ్రీనివాస్ గౌడ్, బొల్లపల్లి లక్ష్మణ్ గౌడ్, గడ్డం సంపత్ గౌడ్, ముత్యం నాగరాజు గౌడ్, ఆరేల్లి ప్రవీణ్ గౌడ్, బత్తిని సంపత్ గౌడ్,బొనగని సతీష్ గౌడ్, మెడగని రాంబాబు గౌడ్, బొమ్మ వెంకటేష్ గౌడ్,పురెళ్ళ అనిల్ గౌడ్,గౌడసంఘం సభ్యులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ ఎన్నిక

### అధ్యక్షునిగా బ్రహ్మచారి

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 20 అక్షరం న్యూస్:

సెంటినరీ కాలనీ విశ్వ బ్రహ్మణ సంఘం, శ్రీ శివ వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడినది. 8వ కాలనీ గౌరవ అధ్యక్షులు నాగుల మల్యాల రాజమౌళి అధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా అయిలపురం బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శి గా ధర్మపురి దేవి కిషన్, కోశాధికారి గా కాసుల వెంకట సత్యనారాయణ, ఉపాధ్యక్షులు గా కట్ట భూమయ్య, కొత్తపల్లి పుల్లయ్య, ముల్కొజ్ భరత్, ముఖ్య సలహాదారులు గా గన్ముకుల రాజ కుమార్, నరసింహ చారి,ఏర్రోజు రాజ కుమార్, ఉప్పుల వెంకటేశ్వర్లు,సంయుక్త కార్యదర్శిగా కలికోట భూమయ్య, రామగిరి భూమయ్య, రామగిరి రాజు, డాక్టర్ ఈ.రమేష్, కార్యవర్గ సభ్యులుగా పూసాల.సత్యనారాయణ, ఏర్రోజ్ కిరణ్, కే. లక్ష్మణ్, శ్రీమంతుల శంకర్, అనుస్కరి సదానందం, చింతల సదానందం లు ఎన్నికైనారు.

# పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలి

- జిల్లా నుండి 75 మంది ఎస్సీ టి పి సి లను ప్రాథమిక శిక్షణ కొరకు ట్రైనింగ్ సెంటర్లకు తరలింపు...
- ఎస్పీ రోహిత్ రాజు...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం/ ఫిబ్రవరి 20/ అక్షరం న్యూస్ :

తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా కానిస్టేబుల్ అభ్యర్థుల భర్తీ ప్రక్రియలో భాగంగా నిర్వహించిన అన్ని పరీక్షలలో ఉత్తీర్ణులై జిల్లా నుండి ఎంపికైన 75 మంది అభ్యర్థులను మంగళవారం 09 నెలల ప్రాథమిక శిక్షణ నిమిత్తం ట్రైనింగ్ సెంటర్లకు పంపడమైనదని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఇందులో సివిల్ కానిస్టేబుల్ పురుషులు 27 మందిని సైబరాబాద్ (సి టి సి ) ట్రైనింగ్ సెంటర్ నకు, సివిల్ మహిళలు 18 మందిని పి టి సి వరంగల్ నకు, అర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్స్ పురుషులు 22 మందిని మొదటి బెటాలియన్, యూసుఫ్ గూడ నందు, ఏఆర్ మహిళలు 08 మందిని, టి ఎస్ పి ఏ ట్రైనింగ్ సెంటర్లకు పంపడం జరిగిందని ఎస్పీ తెలిపారు. వీరిని జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ నుండి ప్రత్యేక వాహనాలలో ఆయా ట్రైనింగ్ సెంటర్లకు శిక్షణ కొరకు పంపడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేయటానికి అర్హత సాధించిన అభ్యర్థులు అందరికీ ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్యక్షంగా ప్రజలకు సేవలు అందించడంలో పోలీసుల పాత్ర చాలా కీలకమని అన్నారు. పోలీస్ శాఖలో పనిచేయాల్సిన ప్రతి ఒక్కరూ శారీరకంగా దృఢంగా ఉండాలని అందుకోసమే ప్రతి ఒక్కరికీ ముందుగా క్రమశిక్షణతో కూడిన శిక్షణను అందించడం జరుగుతుందని అన్నారు. శారీరకంగా దృడంగా తయారయ్యేందుకు, ఇతర శిక్షణా తరగతులలో అందరూ మంచి ప్రావీణ్యాన్ని సాధించి విజయవంతంగా తమ శిక్షణను పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగానే శిక్షణ నిమిత్తం ఆయా ట్రైనింగ్ సెంటర్లకు వెళ్లే జిల్లా అభ్యర్థులందరూ ఉత్సాహంగా, మంచి ప్రతిభతో, క్రమశిక్షణతో శిక్షణను పూర్తి చేసుకొని మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, అడ్మిన్ ఆర్ఐ రవి ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో మూడు రాజ్యసభ సీట్లు ఏకగ్రీవం

### రేణుకాచౌదరి,అనిల్, వద్దిరాజుల ఎన్నిక

**హైదరాబాద్, ఫిబ్రవరి20** అక్షరం న్యూస్:

రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారం సాయంత్రం ముగియడంతో తెలంగాణ నుంచి పోటీలో ఉన్న ముగ్గురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో 3 స్థానాలకు కాంగ్రెస్ నుంచి ఇద్దరు, బీఆర్ఎస్ నుంచి ఒకరు బరిలో నిలవగా.. ఎన్నిక ఏకగ్రీవమైంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నుంచి వద్దిరాజు రవిచంద్ర నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే శ్రమజీవి పార్టీ తరఫున జాజుల భాస్కర్, భోజరాజు కోయల్కర్, స్వతంత్ర అభ్యర్థిగా కిరణ్ రాథోడ్ లు నామినేషన్లు వేశారు. అయితే, రాజ్యసభ అభ్యర్థిగా పోటీ చేయాలనుకునే ఒక్కో అభ్యర్థికి కనీసం 10 మంది ఎమ్మెల్యేలు సంతకాలు చేయాల్సి ఉంటుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు మినహా మిగిలిన ముగ్గురికీ మద్దతుగా ఎమ్మెల్యేలెవరూ సంతకాలు చేయలేదు. ఈ క్రమంలో ఆ ముగ్గురి నామినేషన్లను రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించనున్నారు. రేణుకాచౌదరి రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ గా పేరు పొందారు. 1984లో టీడీపీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన ఆమె.. 1986లో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు జరిగిన ఎన్నికల్లో బంజారాహిల్స్ నుంచి కార్పొరేటర్ గా గెలిచారు. 1986 నుంచి 98 వరకూ రెండుసార్లు రాజ్యసభ సభ్యురాలి గా పని చేశారు. 1999, 2004లో ఖమ్మం లోక్ సభ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. హెచ్ డీ దేవెగౌడ ప్రభుత్వంలో కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పని చేశారు. 2004లో కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా, 2006 నుంచి కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పని చేశారు. 2009 ఎన్నికల్లో ఖమ్మం లోక్‌సభ నుంచి పోటీచేసి నామా నాగేశ్వరరావు చేతిలో ఓటమి పాలయ్యారు. సికింద్రాబాద్ మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అంజన్ కుమార్ యాదవ్ తనయుడే అనిల్ కుమార్ యాదవ్. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2023లోనూ అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు యత్నించారు. అయితే, పార్టీలో వన్ ఫ్యామిలీ.. వన్ టికెట్ ఫార్ములా అమలుతో ఆ సీటును తండ్రి కోసం త్యాగం చేశారు. యూత్ కాంగ్రెస్ లో చురుగ్గా పని చేసి మంచి గుర్తింపు పొందడంతో రాజ్యసభ ఛాన్స్ దక్కింది. గతంలో బండ ప్రకాష్ రాజీనామా వల్ల ఖాళీ అయిన రాజ్యసభ సీటును వద్దిరాజుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చారు. 2022, మే 24న ఈ పదవికి ఎన్నికైన వద్దిరాజు కేవలం రెండేళ్లే ఎంపీగా కొనసాగడంతో ఆయనకు మరోసారి గులాబీ బాస్ అవకాశం కల్పించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా వరంగల్ ఈస్ట్ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం బీఆర్ఎస్ లో చేరారు. మొత్తంగా ఇద్దరు కాంగ్రెస్, ఒక బీఆర్ఎస్ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించనున్నారు.

# ఎందరు కలిసినా జగన్‌ను ఏమీ చేయలేరు

### గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని

**గుడివాడ, ఫిబ్రవరి20 : అక్షరం న్యూస్:**

రాష్ట్రంలో ఎన్ని పార్టీలు పొత్తులు పెట్టుకుని సీఎం జగన్‌ని ఢీ కొట్టాలని చూసినా నిరూపయోగమేనని మాజీ మంత్రి గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై సీఎం జగన్ బహిరంగ చర్చకు రావాలంటూ టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన ఛాలెంజ్‌కు కొడాలి కౌంటర్ ఇచ్చారు. కృష్ణా జిల్లా గుడివాడలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. 'సీఎం జగన్ చాలా క్లారిటీతో ఎన్నికలకు వెళ్తున్నారు. మంచి జరిగితే మరో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అసెంబ్లీలో అవకాశం వచ్చినప్పుడు చంద్రబాబు మాట్లాడకుండా.. సోషల్ మీడియాలో ఛాలెంజ్‌లు విసురుతున్నారు. 14 ఏళ్లు బాబు అధికారంలో ఉన్నప్పటికంటే.. జగన్ హయాంలో ఎంతో అభివృద్ధి జరిగింది. వీటిపై చర్చకు సిద్ధమా. సీఎంగా ఎవరుండాలో నిర్ణయించేది ప్రజలే. తనలా మాజీలుగా ఉన్న వారితో బాబు ఛాలెంజ్‌లు చేసుకోవాలి. ప్రజలెన్నుకున్న నేతలతో కాదు. మూడు పార్టీలతో కలిసి వస్తున్న బాబుది జగన్‌ని ఎదుర్కోలేని స్థాయి' అని నాని అన్నారు.

# ఎంపీ వద్దిరాజు రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నిక...

ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 20 (అక్షరంన్యూస్)

రాజ్యసభ ఎన్నికల్లో వద్దిరాజు రవిచంద్ర తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు తమ పార్టీ అభ్యర్థిగా రవిచంద్రను ఎంపిక చేసిన విషయం తెలిసిందే.ప్రస్తుతం శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ గా ఉన్న డాక్టర్ బండా ప్రకాష్ రాజ్యసభ సభ్యత్వాన్ని రాజీనామా చేయడంతో 2022లో వచ్చిన ఉప ఎన్నికల్లో రవిచంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాజ్యసభ ఎన్నికల్లో ఉపసంహరణల అంకం ముగియడం, మూడు ఖాళీలకు ముగ్గురు మాత్రమే నామినేషన్స్ దాఖలు చేయడం వద్దిరాజు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.ఇందుకు సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డి, అసెంబ్లీ సెక్రటరీ నర్సింహాచార్యుల నుంచి రవిచంద్ర స్వీకరించారు.వద్దిరాజు మరో ఆరేళు 2030వరకు రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతారు.రవిచంద్ర అసెంబ్లీలో ఎమ్మెల్సీలు తాతా మధు,శేరీ సుభాష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య,తన కుటుంబ సభ్యులతో సమక్షంలో ధృవీకరణ పత్రాన్ని అందుకున్నారు.. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట ధర్మపత్ని విజయలక్ష్మీ,ఆయన అన్నలు వద్దిరాజు కిషన్, వద్దిరాజు దేవేందర్-ఇందిరమ్మ, తమ్ముడు వద్దిరాజు వెంకటేశ్వర్లు, కూతురు డాక్టర్ గంగాభవాని,కుమారులు సాయి నిఖిల్ చంద్ర, నాగరాజు-అర్చిత,ప్రీతమ్, అల్లుడు బొరిగం విజయ్ తదితరులు ఉన్నారు.అసెంబ్లీ ఆవరణలో ఎంపీ వద్దిరాజును కలిసి ప్రముఖ వాస్తుశిల్పి ముద్దు వినోద్, ప్రముఖ న్యాయవాదులు సోమ భరత్ కుమార్,ఊసా రఘు, చెరుకూరి శేషగిరిరావు,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుట్టం పురుషోత్తం రావు,సంఘం ప్రముఖులు ఆకుల రజిత్,మరికల్ పోత సుధీర్ కుమార్,ఆది విష్ణుమూర్తి,కూసం శ్రీనివాసులు, వెంకట్ లాల్,రాపర్తి రాజా,ఆర్వీ మహేందర్, సన్నిహితులు గాయత్రి శ్రీనివాస్ రెడ్డి,వేం రాంచంద్రారెడ్డి, వేం యాకూబ్ రెడ్డిలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# సమ్మక్క జాతరకు వేళాయె..

- నేటి నుంచి 24 వరకు తల్లుల దర్శనం
- ఏర్పాట్లు పూర్తి చేసిన జాతర కమిటీ నిర్వాహకులు
- వివిధ ప్రాంతాల నుండి రానున్న భక్తులు

హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మినీ మేడారం జాతరకు ముస్తాబైంది. నేటి నుంచి 24 వరకు నిర్వహించనున్న జాతరకు వేలాది మంది భక్తులు తరలివచ్చి సమ్మక్క సారలమ్మ ను దర్శించుకుంటారు. ఎత్తు బంగారం, చీర, సారె, పసుపు, కుంకుమలు సమర్పించి మొక్కులు సమర్పిస్తారు. ఇందుకోసం జాతర కమిటీ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. తాగునీరు, క్యూలైన్లు తదితర వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి సారించారు. స్నానాల ఘట్టాలకు పైపులైన్లు, తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. సమ్మక్క సారలమ్మల గద్దెలకు రంగులు వేసి అందంగా తీర్చిదిద్దారు. నేడు సారలమ్మ గద్దెకు వచ్చుట, రేపు సమ్మక్క గద్దెకు వచ్చుట, గురువారం భక్తులు తల్లులకు మొక్కులు సమర్పించుట, శుక్రవారం సమ్మక్క సారలమ్మలు వన ప్రవేశం చేస్తారని ప్రధాన పూజారి దోబె నరసింహారాజు తెలిపారు.

### జాతరలో భక్తులకు సేవలు..

ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో ముల్కనూర్, వంగర ఎస్సైలు సాయిబాబు, వెంకటేశ్వర్లు ల ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. జాతరలో ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మూడు షిఫ్టుల్లో 26 మంది వైద్య సిబ్బందితో భక్తులకు వైద్య సేవలు అందించనున్నట్లు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. జాతర పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా 90 మంది పారిశుద్ధ కార్మికులు, 31 మంది సూపర్వైజర్లలను రెండు షిఫ్టుల వారిగా సిబ్బందిని కేటాయించినట్లు ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్ తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలవకుండా పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నట్లు తెలిపారు.

### 45 ఏళ్ల నుంచి జాతర

ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతర 45 ఏళ్ల నుంచి కొనసాగుతుంది. ఈ జాతరకు చుట్టుపక్కల జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు. జాతర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి.

-దోబే నరసింహారాజు, పూజారి

### భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఏర్పాట్లు పూర్తి చేశాము. గద్దెలకు పెయింటింగ్, చలువ పందిళ్లు వేయించాం. పోలీస్, రెవెన్యూ అధికారుల సహకారంతో జాతరను ప్రశాంతంగా కొనసాగిస్తాం.

మాడుగుల వీరస్వామి, జాతర ఉత్సవ కమిటీ చైర్మన్

# ఇక రెండు సార్లు బోర్డు పరీక్షలు

**2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు**

**టెన్త్, ఇంటర్ పరీక్షలపై కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి20** (అక్షరం న్యూస్):

పదో తరగతి, ఇంటర్ బోర్డు పరీక్షలకు విద్యార్థులు రెండుసార్లు హాజరయ్యేందుకు అవకాశం ఇవ్వనున్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రకటించారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లో పీఎం శ్రీ (ప్రైమ్ మినిస్టర్ స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బోర్డు పరీక్షలపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2020లో తీసుకొచ్చిన కొత్త జాతీయ విద్యా విధానంలో విద్యార్థులపై ఒత్తిడిని తగ్గించడం ఒకటని, ఈ క్రమంలో విద్యార్థులు రెండుసార్లు బోర్డు పరీక్షలకు హాజరయ్యే అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరం నుంచి రెండుసార్లు 10, ఇంటర్ విద్యార్థులు బోర్డు పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. గత ఏడాది ఆగస్టులో విద్యా మంత్రిత్వ శాఖ ప్రకటించిన కొత్త కరికులం ఫ్రేమ్‌వర్క్ ప్రకారం.. విద్యార్థులు మంచి పనితీరు కనబరిచేందుకు తగినంత సమయం ఇవ్వడానికి బోర్డు పరీక్షలు సంవత్సరానికి కనీసం రెండుసార్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా ఉంచడం, నాణ్యమైన విద్యతో వారిని సంపన్నం చేయడం, విద్యార్థులను సంస్కృతితో అనుసంధానం చేయడం, భవిష్యత్తు కోసం వారిని సిద్ధం చేయడం జాతీయ విద్యా విధానం ఉద్దేశమన్నారు. ఇదిలా ఉండగా.. దేశవ్యాప్తంగా విద్యార్థులు తమ మాతృభాషలో చదుకునేందుకు అవకాశం కల్పించాలని నిర్ణయించిన కేంద్రం రాబోయే మూడేళ్లలో అన్ని తరగతుల పాఠ్య పుస్తకాలను ప్రాంతీయ భాషల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించింది. ఈ మేరకు ట్రాన్స్‌లేషన్ చేయాలని ఎన్‌సీఈఆర్‌టీ, యూజీసీ, ఏఐసీటీఈ, ఇగ్నో, జాతీయ సార్వత్రిక విద్యా పీఠం (ఔఎక్లా)తోపాటు కేంద్రీయ విద్యాసంస్థలైన ఐఐటీలు, ఎన్ఐటీలు, సెంట్రల్ వర్సిటీలను విద్యాశాఖ ఆదేశించింది. మాతృభాషలో చదువుకోవడాన్ని ప్రోత్సహించాలని జాతీయ నూతన విద్యా విధానం-2020 సిఫారసు చేసిన విషయం తెలిసిందే. బీటెక్ కోర్సులనూ ప్రాంతీయ భాషల్లో బోధనకు ఏఐసీటీఈ దేశవ్యాప్తంగా అనుమతి ఇస్తుండగా.. మధ్యప్రదేశ్‌లో ఎంబీబీఎస్ కోర్సు హిందీ మాధ్యమంలో ఇప్పటికే ప్రారంభమైంది. పీఎంశ్రీ పథకంపై కేంద్రమంత్రి మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్‌లోని 211 పాఠశాలలను హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో అప్‌గ్రేడ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఒక్కోదానికి రూ.2కోట్లు వెచ్చించనున్నట్లు పేర్కొన్నారు. 2036 ఒలింపిక్ క్రీడలకు భారత్ ఆతిథ్యం ఇస్తుందని, నాలుగేళ్లలో జరిగే ఈ ఈవెంట్‌లో దేశానికి 10శాతం పతకాలు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన లథెట్ల నుంచే రావాలని ఆకాంక్షించారు. ఇందుకోసం రాష్ట్రంలోని క్రీడాకారులు ఈ ఏడాది నుంచే సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## కుప్పంలో నారా భువనేశ్వరి యాత్ర

**కుప్పం, ఫిబ్రవరి20 అక్షరంన్యూస్)**

టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన 'నిజం గెలవాలి' యాత్ర కొనసాగుతోంది. మంగళవారం చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని గుడిపల్లి మండలం కొడతనపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త వెంకటేష్ కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గతేడాది అక్టోబరు 10న వెంకటేష్ గుండెపోటుతో మృతిచెందారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, రూ.3 లక్షల చెక్కును అందజేశారు. పార్టీ తరపున వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వెంకటేష్ ముగ్గురు పిల్లలను ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చదివించనున్నట్లు ప్రకటించారు.

## రూ.8,437 కోట్ల జీహెచ్ఎంసీ వార్షిక బడ్జెట్

**వాడీవేడిగా రెండోరోజు సమావేశాలు**

**అధికారుల తీరుపై మండిపడ్డ కార్పొరేటర్లు**

**హైదరాబాద్, ఫిబ్రవరి20** అక్షరంన్యూస్)

ఆర్థిక సంవత్సరం 2024 -25కి సంబంధించిన బడ్జెట్‌ను జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి ప్రవేశపెట్టారు. రూ.8,437 కోట్ల వార్షిక బడ్జెట్‌ను జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో ఆమె సమర్పించారు. సాధారణ బ్జడెట్ రూ.7937 కోట్లు కాగా డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించినట్టు ఆమె వివరించారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో బ్జడెట్‌పై చర్చ జరిగింది. జీహెచ్ఎంసీ బ్జడెట్ లెక్కలో స్పష్టత కనిపించడం లేదని ఎంఐఎం ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ విమర్శించారు. రూ.3,646 కోట్లు ఆదాయం చూపిస్తున్నారు. ఇందులో అన్ని ఖర్చులు కలిపి రూ.3,500 కోట్లు అవుతుంది. అన్ని ఖర్చులు పోగా మిగిలిన రూ.450 కోట్ల నిధులతో మాత్రమే జీహెచ్ఎంసీ నడుస్తుందా?' అని ప్రశ్నించారు. జీహెచ్ఎంసీలో ఆదాయం కంటే ఖర్చులు ఎక్కువగా ఉన్నాయని, రూ.3 వేల కోట్లు జీహెచ్ఎంసీకి ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించాలని డిమాండ్ ఉన్నా రూ.1100 కోట్లు మాత్రమే తక్కువ పెట్టారు. జీహెచ్ఎంసీలో అదనపు ఖర్చుల కోసం ఆదాయ మార్గాలు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. జీహెచ్ఎంసీ రూ.128 కోట్లు మాత్రమే లోన్స్ రూపంతో తెచ్చే పరిస్థితి ఉందని లెక్కలు చెప్తున్నాయని మ్మెల్యే మాజీద్ హుస్సేన్ ప్రస్తావించారు. జీహెచ్ఎంసీ బ్జడెట్ పుస్తకం అనేది లెక్కల కోసం మాత్రమేనా?. రూ.6 వేల కోట్ల లోన్ బకాయిలు ఉన్నాయి వాటి పరిస్థితి ఏంటి?. అప్పులు, లోన్స్ చూశాక జీహెచ్ఎంసీ పటిష్ఠంగా ఉందని ఎలా నమ్మాలి. ఆయా డివిజన్లకు 11వందల కోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉందని మ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. నిర్లక్ష్యంగా ఉన్న అధికారుల చర్యలు తీసుకునేందుకు జీహెచ్ఎంసీ సిద్ధమైంది. వివరాలు సేకరించాలని మేయర్ విజయలక్ష్మి నిర్ణయం తీసుకున్నారు. ఎక్కువకాలం పనిచేస్తున్న, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వారి లెక్కలు తయారు చేయాలని మేయర్ ఆదేశించారు. లిస్ట్ రెడీ అయ్యాక ప్రభుత్వానికి అందించాలని లేదా ఇతర శాఖలకు పంపాలని జీహెచ్ఎంసీ యోచిస్తోంది. మరోవైపు జీహెచ్ఎంసీలో పని చేస్తున్న 45 మంది రిటైర్డ్ ఉద్యోగులను తొలగిస్తూ కౌన్సిల్ తీర్మానం చేసింది. కార్పొరేటర్లకు, ప్రజాసమస్యలపై రెస్పాన్స్ అవ్వని ఆఫీసర్స్‌ను బదిలీ చేస్తూ ఈ తీర్మానం చేసింది. రెండో రోజు జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం హాట్‌హాట్‌గా సాగింది. మంగళవారం ఉదయం మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన బల్దియా సర్వసభ్య సమావేశం మొదలైంది. ఈ సందర్భంగా సభలో కౌన్సిలర్లు ప్రజా సమస్యలను ఎకరువు పెడుతున్నారు. హైదరాబాద్‌లో కుక్కల బెడద తీవ్రంగా ఉందని.. కుక్కలు కరిసి జనాల ప్రాణాలు పోతున్నాయని.. అయినా పట్టించుకోరా అంటూ అధికారులను కార్పొరేటర్లు నిలదీశారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో స్పోర్ట్స్ తక్కువ, ఫంక్షన్స్ ఎక్కువ అని కార్పొరేటర్లు చెబుతున్నారు. కార్పొరేటర్లను అధికారులు పట్టించుకోవడం లేదంటూ బీజేపీ కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు కార్పొరేటర్లను కుక్కల కన్నా హీనంగా చూస్తున్నారన్నారు. కనీసం అధికారులు తమ ఫోన్లు కూడా ఎత్తడం లేదని కార్పొరేటర్ల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు తాము ఏమి సమాధానం చెప్పాలని కార్పొరేటర్లు ప్రశ్నించారు.

## తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డిపై హత్యాయత్నం

**ఒంగోలు, ఫిబ్రవరి20** అక్షరంన్యూస్)

: ఏపీ తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై కొందరు దుండగులు హత్యాయత్నం చేశారు. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై కత్తులతో దాడికి పాల్పడ్డారు. దుండగుల కత్తి దాడిలో తీవ్రంగా గాయపడ్డ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డికి తీవ్ర రక్తస్రావమైంది. ఆయనను చికిత్స నిమిత్తం ఒంగోలు సంఘమిత్ర ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఆయన పరిస్థితి విషమంగా ఉందని, ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్నారని సమాచారం. ఆర్థిక లావాదేవీల వివాదం కారణంగా మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై హత్యాయత్నం జరిగినట్లు వినిపిస్తోంది.

## టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌కు 200 జింకల తరలింపు

**కాకినాడ, ఫిబ్రవరి20** (అక్షరం న్యూస్):

కాకినాడ నాగార్జునసాగర్ ఫెర్టిలైజర్ అండ్ కెమికల్ ఫ్యాక్టరీ గ్రీన్ బెల్ట్ పార్కులో సెంట్రల్ జూ అథారిటీ ఆఫ్ ఇండియా అనుమతితో కొనసాగుతున్న జూ పార్కులో ఉన్న 200 జింకలలో మొదటి విడతగా 30 జింకలను నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ కు తరలించినట్లు కోరంగి వన్యప్రాణి విభాగం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.ఎస్.ఆర్.వరప్రసాద్ తెలిపారు. చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఆంధ్ర ప్రదేశ్ ఉత్తర్వుల అనుసరించి జిల్లా అటవీ శాఖ అధికారిని ఎస్. భరణి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ టైగర్ పశు వైద్యులు అరుణ్ వెస్లీ, శ్రీ వెంకటేశ్వర జూపార్క్ తిరుపతి , ఇందిరా ప్రియదర్శిని జూ పార్క్ విశాఖపట్నం పశువైద్య బృందం ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన బొమా టెక్నిక్ ద్వారా వన్యప్రాణులను పట్టుకుని వాటిని తరలిస్తున్నట్లు తెలిపారు. వన్య ప్రాణులకు ఏ విధమైన ఒత్తిడి లేకుండా రిస్క్యూ చేసి తరలించే బొమా టెక్నిక్ పక్రియ ద్వారా వీటిని పట్టుకున్నట్లు తెలిపారు. తొలి విడతలో భాగంగా 16వ తేదీన పట్టుకుని 37 జింకలను 17వ తేదీన నాగార్జునసాగర్ టైగర్ రిజర్వు నకు తరలించి మదువైన ఎంక్లోజర్ ద్వారా నూరు శాతం సురక్షితంగా టైగర్ రిజర్వులోనికి విడిచిపెట్టడం జరిగిందని తెలిపారు.

## పేదింటి ఆడబిడ్డ కుటుంబంకు అండగా నిలిచిన ఆది

- పేదింటి బిడ్డ హారిక పెండ్లికి రూ.10వేల ఆర్థిక సాయం.
- 'ఆది' ఆదేశాలతో ఆడబిడ్డ కుటుంబ సభ్యులకు నగదు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.
- ఆనందం వ్యక్తం చేస్తూ, ఆదికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన వెంగల రాధ-సురేష్ కుటుంబ సభ్యులు.
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నాడు.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి – 20 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం జగిత్యాల జిల్లా కథలపూర్ మండలం తుర్తి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన వెంగల రాధ-సురేష్ దంపతుల కుమార్తె హారిక వివాహం ఈనెల 29న కరీంనగర్ లో జరగనుంది. అయితే యువతిది నిరుపేద కుటుంబం కావడంతో ఆమె వివాహానికి తన వంతు సాయంగా రూ.10వేల ఆర్థిక సాయం అందించి ఆపదలో అండగా నిలిచాడు 'ఆది'. 'ఆది' ఆదేశాల మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తూ0. మధు, కనికరపు రాకేష్, ఖమ్మం గణేష్, హరీష్ ఇతర నాయకులు వేములవాడ పట్టణంలోని 12వ వార్డ్ సాయి నగర్ లో నివాసం ఉంటున్న హారిక తల్లిదండ్రులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా యువతి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో అండగా నిలిచిన 'ఆది'కి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతూ, జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 20(అక్షరం న్యూస్):** అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పై వంగర పోలీసులు కేసు నమోదు చేశారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా మండలంలోని వంగరకు మంగళవారం ఉదయం టిఎస్12 యూ 8343 రిజిస్ట్రేషన్ నంబర్ గల టిప్పర్ లో ఇసుకను తరలిస్తుండగా వంగర ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు పట్టుకున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. దీంతో టిప్పర్, యజమాని రాకేష్, డ్రైవర్ శ్రీకాంత్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బ్రహ్మోత్సవాల గోడపత్రిక విడుదల

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి20/అక్షరం న్యూస్:** మండల పరిధిలో జోగులాంబ గద్వాల జిల్లా అయిజ శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన మరియు గోడపత్రిక విడుదల చేసిన ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు రైతులు పట్టణవాసులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్ దొండపాటికి శుభాకాంక్షలు తెలిపిన డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

**ఖమ్మం జిల్లా /ఫిబ్రవరి.20/ అక్షరం న్యూస్:** ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డిసిసిబి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన దొండపాటి వెంకటేశ్వరావు కు ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర మార్కెటింగ్ సొసైటీ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఖమ్మంలోని డిసిసిబి ప్రధాన కార్యాలయంలో దొండపాటిని కలిసి కొత్వాల అభినందనలు తెలిపారు. శాలువా, బొకే లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ కన్వీనర్ నల్లమల్ల వెంకటేశ్వరరావు, బయ్యారం కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, పాల్వంచ మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఓవర్సీస్ పథకానికి మైనార్టీలు దరఖాస్తు చేసుకోండి

- ఇతర సమాచారం కొరకు 8520860785 నెం కు సంప్రదించండి

మైనారిటీ జిల్లా అధ్యక్షులు : యాకూబ్ పాషా

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఫిబ్రవరి.20/ అక్షరం న్యూస్:** విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న మైనారిటీ విద్యార్థుల కొరకు మైనారిటీ సంక్షేమ శాఖ ద్వార అందిస్తున్న సీఎం ఓవర్సీస్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు యం.డీ.యాకూబ్ పాషా మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు కలిగి, గత ఏడాది 2023 ఆగస్ట్ ,డిసెంబర్ లో పోస్ట్ గ్రాడ్యూయేషన్, పీ.హెచ్ డి లలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు మాత్రమే ఈ స్కాలర్ షిప్ పొందడానికి అర్హులని పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు మార్చి 20వ తేదీ లోపు సంబంధిత ధృవీకరణ పత్రాలతో (తెలంగాణఈ పాస్ ) www.telanganaepass.cgg.gov.in అనే వెబ్ సైట్ ఆన్లైన్ చేసి, హార్డ్ కాపీని ఏప్రిల్ 15 లోపు జిల్లా మైనారిటీ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఈ ఉపకార వేతనాలకు ఎంపికైన వారికి 20 లక్షల రూపాయలతో పాటు విమాన చార్జీల నిమిత్తం 60 వేల రూపాయలు కూడా అందిస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని మైనారిటీ వర్గాలకు చెందిన ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర సమాచారం కొరకు 8520860785 నంబరుకు సంప్రదించాలని అన్నారు.

# గత ప్రభుత్వం రామగుండంను బొందల గడ్డగా మార్చింది

- కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఖజానాను ఖాళీ చేశారు.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నారు.
- సి ఎస్ ఆర్ ఫండ్స్ ఇక్కడి నుండి పక్క జిల్లాలకు తరలించారు.ఇకపై అలాంటి పరిస్థితి ఉండదు.
- గోదావరిఖనిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాగూర్ మీడియా సమావేశం.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 20/అక్షరం న్యూస్:** గత ప్రభుత్వం రామగుండంను బొందల గడ్డగా మార్చారని,కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఖజానాను పూర్తిగా ఖాళీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. గోదావరిఖని గాంధీ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలందరూ తనను శాసనసభ్యునిగా గెలిపించి అవకాశం కల్పించారని అసెంబ్లీ సమావేశాల తర్వాత చిత్తశుద్ధితో పనిచేస్తున్నాను అసెంబ్లీ ఎనిమిది రోజులసమయంలో నాలుగు రోజులు రామగుండం లోని ప్రధాన సమస్యల ను చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. కార్మిక క్షేత్రం ఒకవైపు మరోవైపు వ్యవసాయ క్షేత్రం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు మంచినీళ్లు సాగునీరు అందిస్తున్నాము మన ప్రాంతానికి మంచినీరు సాగునీరు అందించలేకపోవడం బాధాకరమన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వంతో చర్చించి పండ్స్ కేటాయించామని త్వరలోనే పనులు ప్రారంభమైతే ఈ ప్రాంత ప్రజలకు మంచినీటి సమస్య సాగునీరు సమస్య తీరుతుంది అన్నారు.ఎన్టిపిసి లో 1ఐ 800 మెగావాట్ లతోపాటు 3ఐ800 మెగావాట్ల పవర్ ప్లాంట్ నెలకోల్పోవడానికి కృషి చేస్తున్నానని అదేవిధంగా రామగుండం బి థర్మల్ కేంద్రం 800 మెగా వార్ట్స్ గా మారుస్తానని అన్నారు ఓసిపి 5 వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని సంస్థ సీఎన్ఎండితో చర్చించి గ్రీన్ ఆక్సిజన్ పేరిటపచ్చదనం పర్యావరణం కార్యక్రమంలో భాగంగా మిలియన్ చెట్లను నాటాలని ప్రతిపాదించినట్లు అన్నారు. అదేవిధంగా ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం విరివిగా చెట్లు నాటాలని ఆదేశించినట్లు తెలిపారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం ఒకప్పుడు అంతర్గాం స్పిన్నింగ్ వీవింగ్ మిల్లుల తో,ఎఫ్పీఐ,

ఎన్ టి పి సి పవర్ ప్లాంట్,రామగుండం బి థర్మల్ పవర్ స్టేషన్,సింగరేణి కాలరీస్ బొగ్గు గనులు, కేషోరామ్ సిమెంట్ పరిశ్రమలతో మాన్ చెస్టర్ ఆఫ్ ఆఫ్ ఇండియా గా పేరొందిన రామగుండం పారిశ్రామిక ప్రాంతం నేడు పరిశ్రమలు మూసివేత బొగ్గు గనుల మూసివేత ఓపెన్ కాస్ట్ ప్రారంభంతో నిరుద్యోగ సమస్య పెరిగి వాతావరణ కాలుష్యం కోరల్లో చిక్కుకున్నాయి రాజ్ ఠాగూర్ ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం నగరపాలక కార్పొరేషన్ అందమైన నగరంగా తీర్చిదిందేందుకు సి ఎస్ ఆర్ స్పెషల్ గ్రాంట్ ఫండ్స్ కేటాయించామని ప్రతి డివిజన్ కు అయిదు లక్షల చొప్పున 50 డివిజన్లో అభివృద్ధి పార్కులో అభివృద్ధి చేపట్టనున్నట్లు తెలిపారు. పరిశ్రమల సి ఎస్ ఆర్ ఫండ్స్ ఇక్కడి నుండి పక్క జిల్లాలకు తరలించారు ఇక పై ఎలాంటి పరిస్థితి ఉండదు.స్థానికంగా ఉన్న కంపెనీల ప్రభావిత గ్రామాలకు మొదటి ప్రాధాన్యత అనంతరం మిగతా స్థలాలకు తరలించాలి.గత ప్రభుత్వం మన రాష్ట్రాన్ని అప్పుల్లో ఉంచితే కాంగ్రెస్ ప్రభుత్వం దానిని పుడ్చే పనిలో పడిందన్నారు.అందులో భాగంగానే 6గ్యారంటీలను అమలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు వేసిన ఘనత కాంగ్రెస్ కి దక్కుతుందన్నారు.సామాన్యుడికి కూడా కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స పొందేలా చేసినందుకు కృషిచేసిన సిఎం.రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

రామగుండానికి 29కోట్లతో ఆర్ అండ్ బి కి నిధులు కేటాయించారు.10కోట్లు డి ఎం ఎఫ్ టి,10కోట్లు ఎమ్మెల్యే స్పెషల్ ఫండ్ కేటాయించినట్టు తెలిపారు.

డివిజన్,గ్రామాలలో,ప్రభుత్వ పాఠశాలలో,తాగుతిటి అవసరాల కోసం ఎమ్మేల్యే స్పెషల్ నిధుల నుండి 10కోట్ల రూపాయలను కేటాయించారు.

గవర్నమెంట్ ఆసుపత్రి లో ట్రామా సెంటర్..

సింగరేణి నుండి ఎస్ టి పి ల నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తున్నాం అన్నారు.సింగరేణి సంబధిత ప్రాంతాలలో సింగరేణి వారి సహకారంతో రోడ్లు, డ్రైన్ లను ఏర్పాటు చేస్తాం.తిలక్ నగర్ లో సింగరేణి సహకారంతో స్కిల్ సెంటర్ ఏర్పాటు,మున్సిపల్, ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్న దోపిడీని ఆపడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం అన్నారు.ఇసుక, బూడిద దొంగ దందాలను ఆపడానికి అధికారులకు పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. దోపిడిని అరికట్టేందుకు పాత్రికేయులు కూడా భాగస్వామ్యం కావాలని కోరారు.రామగుండం విజన్ అనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

రానున్న తరానికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే నా లక్ష్యం.శాసనసభ్యుడిగా ఇక్కడి ప్రజలు నన్ను గెలిపించినందుకు,వారికి సేవ చేసే అవకాశం రావడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు.ఇప్పుడు ఉన్న ప్రభుత్వంలోని సిఎం లాంటి పెద్దలు అందరూ ఇక్కడి ప్రాంతాన్ని అభివృద్ధి చేసే విషయం పై మాకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.34కోట్లతో లక్ష్మి నగర్ అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు.గోదావరిఖని గోదావరి సమీపం లోని సమ్మక్క సారలమ్మ జాతరలో ఏర్పాట్లను ఘనంగా చేశామని,అదే విధంగా అంతర్గాం మండలం లోని గోలి వాడ సమ్మక్క జాతర కోసం 59 లక్షలతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను కట్టదిట్టంగా చేశామన్నారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి20/అక్షరం న్యూస్:** మండల పరిధిలో జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు స్వయం పరిపాలన వేడుకల సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించడం జరిగింది. ఇందులో విద్యార్థులు పాఠశాలలో విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్కూలు యాజమాన్యం కరస్పాండెంట్ మల్లికార్జున్ మరియు హెడ్మాస్టర్ సుజాత నూతన టీచర్లను అభినందిస్తూ ప్రోత్సహించడం జరిగింది. కలెక్టర్ పాత్రగా ఉషశ్రీ, డీ.ఈ.వో అజయ్,ఎం.ఈ.ఓ గా స్పందన,కరస్పాండెంట్ గా సమీర్,హెడ్మాస్టర్ గా పుష్పలత మరియు ఉపాధ్యాయులుగా సాయి దివ్య,అబ్బాస్ గాని,ఆఫ్రిన్, పవన్, ఉషారాణి,పల్లవి, దీక్ష,వీరేశమ్మ,మల్లికార్జున్, అఖిల్,అశోక్, కేశవులు, అమృత, హేమలత, నాని, వైష్ణవి,సృజన,ఈశ్వరి,జోష్ణ, అనుశ్రీ,ఐశ్వర్య, తనుజ, నితిన్, వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఉపేంద్ర గౌడ్,శశాంక్ గౌడ్,ప్రవీణ్ పాల్గొనడం జరిగింది.ద.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 20/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎ మ్మెల్యే మదన్ మోహన్ రావు మంగళవా రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్డి ఓ ప్రభాకర్ తో కలిసి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అంద జేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల కోడ్ ను దృష్టిలో ఉంచుకొని పేద ప్రజలు చెక్కుల కో సం ఎదురుచూడకుండా వారికి ఇబ్బంది క లగకూడదనే ఉద్దేశంతో త్వరితగతిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి చెక్కులను అందించ డం జరిగిందని అన్నారు.ఎల్లారెడ్డి మండ లంలోని 20 గ్రామాలకు చెందిన 73 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి1లక్ష 116రూపా యల చొప్పున 7308468 రూపాయల వి లువైన చెక్కులను అందించడం జరిగిందని అదేవిధంగా నియోజకవర్గంలోనివివిధమం డలాలైన లింగంపేట మండల కేంద్రానికి చెందిన 127 మంది లబ్ధిదారులకు నాగిరె డ్డిపేట మండలానికి చెందిన 65 మంది ల బ్ధిదారులకు తాడ్వాయి రాజంపేట మండ లాలకు చెందిన 23 మంది లబ్ధిదారులకు సదాశివనగర్ రామారెడ్డి మండలాలకు చెందిన48 మంది లబ్ధిదారులకు గాంధారి మండలానికి చెందిన 100 మంది లబ్ధిదా రులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చె క్కులు మంజూరు అయ్యాయని వాటిని కూడా అందించడం జరుగుతుందని తెలి పారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి బాల్రాజ్ గౌడ్ జడ్పిటిసి ఉషా గౌడ్ మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయ కుడు షేక్ గయాజుద్దీన్ మాజీ ఎంపీపీ చె న్న లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు డు అజర్ ఖాద్రి మాజీ ఎంపీటీసీ షేక్ శకా వత్ అలీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కురు మ సాయిబాబా నాగం గోపికృష్ణ సయ్యద్ ఆరిఫ్ శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రామ్ రెడ్డి తది తరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్త లు తహసిల్ కార్యాలయ సిబ్బంది పాల్గొ న్నారు.

## కొటేషన్‌లకు ఆహ్వానం..

**సిద్దిపేట (అక్షరం న్యూస్ ):** భేటీ బచావో భేటీ పడవో పథకం కింద సిద్దిపేట జిల్లాలో అన్ని గ్రామాలలో(మొత్తం 499) గ్రామ పంచాయతీలలో ఆడ మరియు మగ పిల్లల పుట్టుక శాతాన్ని సూచించే విధంగా యువి ప్రింటింగ్ గల్వన్ స్టీల్ షీట్ పై రెండు వైపుల పవర్ కోటింగ్ తో సైజ్ 4ఫీట్ %ఽ% 3ఫీట్ (36 ఇంచులు %ఽ%48 ఇంచు లు) 0.6 ఎం ఎం థిక్నెస్ తో తయారు చేసిన గుడ్డి గుడ్డ బోర్డ్స్, తయారుచేయడానికి మరియు నిర్దేశించిన ప్రదేశాలలో అమర్చడానికి అయ్యే ధరను కోరుతూ కొటేషన్ ల ను ఆహ్వానించడం జరుగు తుందని సిద్దిపేట జిల్లా జిల్లా సంక్షేమ అధికారి సావిత్రి తెలిపారు.కావున ఆసక్తి గల వారు తమ కోటేషన్ ల ను సీల్డ్ కవర్ లో జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్, జిల్లా కలెక్టర్ కార్యాలయం కాంప్లెక్స్ దుద్దేడ, సిద్దిపేట నందు తేదీ 25/02/2024 వరకు సాయంత్రం 5గం ల లోపు ఆఫీస్ పని దినాలలో దాఖలు చేయాలని కోరారు.

## కొత్త విద్యుత్ వైర్లను వేయించండి

**రాజన్న సిరిసిల్ల/ గంభీరావుపేట/ఫిబ్రవరి20(అక్షరం న్యూస్)** గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామ తండాలో గత కొన్ని రోజులుగా కరెంటు స్తంభాలపై విద్యుత్తు వైర్లు చెడిపోవడంతో పలుమార్లు కరెంటు కట్ అవుతుంది ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు. అసలే వేసవి కాలం.. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఇళ్లల్లో ఉండలేని పరిస్థితులు.. పలుమార్లు ఇట్టి విషయాన్ని సెస్ అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోని వైనం ఏమి చేయాలో తెలియక ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కరెంట్ లేని కారణంగా ఇళ్లల్లో ఉండలేని పరిస్థితులు, రాత్రిళ్ళు కరెంటు పోవడంతో తామే సరి చేసుకోవడం, ప్రమాదాలు జరగక ముందే సరిచేయాలని తండావాసులు ఆవేదన వ్యక్తం చేశారు.సక్రమంగా కరంటును సరఫరా చేసేందుకు నూతన విద్యుత్ వైర్లను వేయాలని తండావాసులు కోరుతున్నారు.

## పామాయిల్ రైతుల సమావేశంలో పాల్గొన్న వైరా రైతులు..

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 20 (అక్షరంన్యూస్):** ఆంధ్రప్రదేశ్ లోని దెందులూరు నియోజకవర్గంలో గల విజయరాయి గ్రామంలో పామాయిల్ రైతుల అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. మంత్రితోపాటు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ హాజరై మాట్లాడారు. పామాయిల్ సాగులో మెలకువలు దిగుబడికి కావలసిన సలహాలు సూచనలు అందించినట్లు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమానికి వైరా నుండి శ్రీరామనేని విజయభాస్కర్, నల్లమల వీరభద్రం, పటాన్ జానీ, పోదార పూర్ణచంద్రరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావడం వల్ల తమకు అనేక విషయాలు తెలుసుకున్నామని, వాటిని పాటించి అధిక దిగుబడిలు వచ్చే విధంగా సాగు చేస్తామని వారు తెలిపారు.

## సత్య సంకల్ప సేవా సంస్థ పోస్టర్ లను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 20 (అక్షరంన్యూస్) ఖమ్మం :** రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సత్య సంకల్ప సేవా సంస్థ పోస్టర్ లు ఆవిష్కరించడం జరిగింది . శీనన్న చేతుల మీదుగా మా సేవా సంస్థ పోస్టర్ ఆవిష్కరించడం మాకు చాలా ఆనందంగా ఉందని సత్య సంకల్ప సేవా సంస్థ నేషనల్ ఫౌండర్ %ఽ% చైర్మన్ రెంటపల్లి మాధవి లత , నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కొత్తకొండ ఉమాదేవి , నేషనల్ వైస్ ప్రెసిడెంట్ , నేషనల్ జనరల్ సెక్రెటరీ కుప్పిరాల స్వప్న , నేషనల్ జాయింట్ సెక్రెటరీ కోల ముత్యాల అరుణ , ట్రెజర్ కొంగర నర్మదా , నేషనల్ ప్రోగ్రామింగ్ కోఆర్డినేటర్ కుపిరాల విజయ్ కుమార్ , నేషనల్ కోఆర్డినేటర్ పుచ్చకాయల ప్రమీల , డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ఉమాదేవి , భూక్య మౌనిక హర్షం వ్యక్తం చేశారు . పేద , నిరుపేద ప్రజలకు సహాయం చేయడానికి , ఒంటరి మహిళలకు ఉపాధి కల్పించడానికి మరియు మానవ హక్కుల పరిరక్షణ కోసం మరియు పలు సేవా కార్యక్రమాలు కోసం ఈ సంస్థ ఎంతో దోహదపడుతుందన్నారు .

## విద్యార్థుల దృష్టి చదువుపై మళ్లించేందుకు ఇన్స్పిరేషన్ క్లాస్...

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 20 (అక్షరంన్యూస్):** జడ్పిహెచ్ఎస్ ఏన్కూర్ లో విద్యార్థులను చదువు పై దృష్టి మళ్లించే విధంగా స్ఫూర్తిని కలిగించేందుకు ప్రముఖ సైకాలజిస్ట్ జి. నాగేశ్వరరావు చక్కని ఆదర్శవంతమైన ఇన్స్పిరేషన్ క్లాస్ తీసుకున్నారని ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. ఈ తరగతిలో విద్యార్థులు అందరిని కోపం అశ్రద్ధ కలిగి ఉండవద్దని ఫోన్లను ఉపయోగించవద్దని చక్కటి ఉదాహరణలతో వివరించడం జరిగింది. విద్యార్థులు అందరు జిపిఏ 10/10 లక్ష్యంగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు వచ్చే విధంగా ఉండాలని కోరారు. విద్యార్థులచే జిపిఏ 10/10 సాధిస్తామని అందుకు తగ్గ కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాఘవరావు, రాధాకృష్ణ, పుల్లయ్య, సుజాత, వర్జిన్య ,కస్తూరి, శంకర్రావు ,భీమ్ సింగ్, రాంబాబు, బివి లు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి

- మేడారం సమ్మక్క సారక్క జాతరలో ప్లాస్టిక్ నిషేధంపై పోస్టర్ ఆవిష్కరణ
- జిల్లాలో ఎరువుల కొరత రాకుండా చూడాలి
- ఇటీవల అనారోగ్యంతో మరణించిన జెడ్పీ డిప్యూటీ సీఈవో సుమతి కి నివాళులర్పించిన జడ్పీ సభ్యులు

**సిద్దిపేట (అక్షరం న్యూస్ ):** జిల్లా స్థాయి సంఘ సమావేశాలు సిద్దిపేట జిల్లా కేంద్రమై నటువంటి సిద్దిపేటలో జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణశర్మ అధ్యక్షతన ఈరోజు మూడవ వ్యవసాయం,రెండవ గ్రామీణ నాల్గవ విద్యా వైద్య స్థాయి సంఘ సమావేశాలు జరిగాయి.ఈ సమావేశంలో భాగంగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మరియు జెడ్పి సీఈవో మరియు జెడ్పిటిసిలు జిల్లా అధికారుల తో కలిసి జిల్లా పురోగతిపై క్షేత్రస్థాయిలో పలు విషయా లపై చర్చించారు.ముఖ్యంగా యాసంగి పంటలకు ఎరు వుల కొరత రాకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా చూసు కోవాలని సంబంధిత వ్యవసాయ అధికారికి జడ్పీ చైర్ పర్సన్ ఆదేశించారు. అదేవిధంగా రైతుబంధు పెట్టుబడి సాయం ఇప్పటివరకు జిల్లాలో ఎంతమందికి వచ్చిందని ఎన్ని ఎకరాల వరకు వేయడం జరిగిందని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ధాన్యం కొనుగో లు కేంద్రాల చెల్లింపులు పూర్తిస్థాయిలో చెల్లించినందుకు వారిని అభినందించారు.అదేవిధంగా తాజాగా చిన్నకో దూరు మండలంలో జరిగినటువంటి ఐనా దాడికి 18 దూడలు మరణించగా వాటి ఇన్సూరెన్స్ భీమా చెల్లిం పులు వెనువెంటనే పూర్తిచేయాలని జెడ్పి చైర్పర్సన్ సంబంధిత అధికారికి ఆదేశించారు.ప్రభుత్వం నిర్ణయిం చినటువంటి ఎంతో కీలకమైనటువంటి మేడారం సమ్మ క్క సారక్క జాతర ఉత్సవాలలో ప్లాస్టిక్ రహితంగా చేసుకునే విధంగా శ్రద్ధ చూపాలని ప్లాస్టిక్ వల్ల అనేకమై నటువంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అ న్నారు.ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించే విధం గా జాతరకు వచ్చేటువంటి భక్తులకు ప్రోత్సహించాలని ఆమె సంబంధిత పోస్టర్ని ఆవిష్కరించారు.పశువులకు వైద్య పరీక్షలు నిర్వహణ కోసం ట్రేవీస్ లను అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఏర్పాటు చేయాలని తీర్మానించ డం జరిగింది.అన్ని వర్గాల రైతులకు డ్రిప్ లు అందించే విధంగా చొర తీసుకోవాలని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప నులు పూర్తిచేసి ప్రజలకు వినియోగం లోకి త్వరితగతి న తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధి కారికి సూచించారు.పౌరసరఫరా శాఖలో ఖాళీగా ఉన్న టువంటి 15 చౌక ధరల దుకాణాలు మరియు కొత్తగా కేటాయించినటువంటి మూడు దుకాణాలకు అర్హత కలిగినటువంటి అభ్యర్థులను గుర్తించి డీలర్ షిప్ కేటా యించాలని ఆమె సూచించారు.ఉపాధి హామీ పథకం లో ఏప్రిల్ ఒకటి నుండి వంద రోజుల పనులు ప్రారం భించాలని అన్నారు.మార్చి ఒకటి నుండి పదవ తరగతి ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ ఉండగా మార్చి 18 నుంచి ఫైనల్ ఎగ్జామ్స్ దృష్టిలో పెట్టుకొని సిద్దిపేట జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో వచ్చే విధంగా కృషి చేయాలని విద్యా ర్థులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అంది స్తూ చొరవ తీసుకోవాలని ఆమె సంబంధిత విద్యాధికా రికి సూచించారు.జిల్లాలో త్వరలో ప్రారంభించే గ్రంథాల యాలను ప్రజాప్రతినిధులు అధికారులు అందరి భాగ స్వామ్యంతో త్వరితగతిన ప్రారంభించాలని అధికారుల ను ఆదేశించారు.ఈ సమావేశంలో సంభందిత జడ్పీటీసీ లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# " గంజాయి" సరే మరి బెల్ట్ షాపుల సంగతేంది...?

- కొత్తగూడెం పట్టణం ,మరియు, మండల పల్లెల్లో బార్లను తలపిస్తున్న బెల్ట్ షాపులు
- కిరాణా షాపుల్లోనూ ఏరులై పారుతున్న మద్యం....
- రాత్రింబవళ్లు మత్తులో జోగుతున్నా యువత .. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపుల నిర్వహణ
- నిద్రమత్తులో సంబంధిత అధికారులు....పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు.....

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.20/ అక్షరం న్యూస్:** బీనిషేధిత గంజాయిని అరికట్టేందుకు నిరంతర కృషి బానే ఉంది కాని ప్రతి గల్లికో బెల్ట్ షాపు వెలిసింది దీని సంగతి ఏంటని స్థానిక ప్రజలు సంబంధిత అధికారులను ప్రశ్నిస్తున్నారు. కొత్తగూడెం పట్టణం మరియు జిల్లాలోని ప్రతి పల్లెలో విచ్చలవిడి బెల్టషాపుల దందా జోరుగా సాగుతోంది. కొత్తగూడెం పట్టణంలో రాత్రింబవళ్లు మద్యం కిరాణా సరుకులా లభించడంతో ముఖ్యంగా యువత మత్తులో జోగుతున్నారు. యువతను టార్గెట్ చేసుకున్న బెల్ట్షాపుల నిర్వాహకులు డబ్బు సంపాదనే ధ్యేయంగా బెల్ట్ షాపుల దందా కొనసాగిస్తున్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ, లక్ష్మిదేవిపల్లి , కొత్తగూడెం, చుంచుపల్లి , సుజాతనగర్ లాంటి మండలాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు వెలుస్తున్నాయి. బెల్ట్ షాపుల నిర్వహణకు సిండికేట్ డాన్ లు అన్ని తామై నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి, అక్రమ మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. లైసెన్స్ తో ఏర్పాటైన వైన్స్ లో మద్యం ప్రియులకు కావాల్సిన బ్రాండ్లు దొరకక మద్యం ప్రియులు బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు.

**అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీధి పాలవుతున్నాయి.....**

బెల్ట్ షాపుల దళారి దందా కు బలయ్యేది మధ్యతరగతి ఉద్యోగులు ,దినసరి కూలీలే, కుటుంభ పోషణ కోసం రోజంతా కష్ట పడి వచ్చిన కొద్దీ డబ్బును వ్యాసనానికి అలవాటుపడ్డ మందుబాబులు బెల్ట్ షాపుల వద్ద అధిక రేటు చెల్లించి జేబులకు చిల్లులు వేసుకుంటున్నారు. వైన్ షాపుల్లో లేని బ్రాండ్ మద్యం బెల్ట్ షాపులో ఉండటం గమనార్హం. విచ్చలవిడిగా వెలుస్తున్న బెల్ట్ షాపులు వల్ల మద్యానికి బానిసలైన వ్యక్తులు అప్పులు చేసి మరీ మద్యం తాగడంతో ,మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోందని మహిళలు వాపోతున్నారు. ప్రతి గల్లిలో ,ప్రతి గ్రామంలో విచ్చలవిడిగా బెల్టష్టాపులు నిర్విహిస్తుండటంతో యువత పెడదారి పడుతోందని, సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు సర్వత్రా విపిస్తున్నాయి. ఎక్సైజ్ శాఖ కేవలం గుడుంబా స్థావరాలపైనే దృష్టి పెట్టడంతో పరోక్షంగా బెల్ట్ షాపుల నిర్వాహకులను పెంచి పోషించినట్లుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టనంలో రాత్రి సమయంలో వైన్స్ మూసివేయడంతో మద్యం దొర్గుకదు కానీ కొన్ని కిరాణా దుకాణాల్లో కొంతమంది ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాప్ లలో ఎనిటైమ్ తలుపు తట్టితే చాలు కావాల్సినంత మద్యం ప్రత్యక్షం అవుతుంది. ఆ టైం లో దొరికే ముందుకు ధర ఎంతైనా పర్వాలేదు అన్నట్లు మద్యం ప్రియుల వ్యవహారం ఉంటుంది. ఏది ఎమైనా విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వాకంతో పధానంగా యువత పెడదారిలో పయనిస్తోందని, ఎంతో విలువైన తమ భవిష్యత్తును అబాసుపాలు చేసుకుంటున్నారని. రాత్రి వేల మద్యం అమ్మకాల వల్ల మత్తులో యువత విపరీతమైన ఓవర్ స్పీడ్ వాహనాలు తొలడం , మద్యం మత్తులో వారు ఎం చేస్తున్నారో కూడా అర్థం కానీ పరిస్థితి ఉందని ఇకనైనా సంబంధిత అధికారులు బెల్ట్ షాపులను తొలగించి ,సిండికేట్ రాయుళ్లను, అక్రమ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వ్యక్తులపై పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేసి నిరూ పేద కుటుంబాలను ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ అందజేత...

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 20 (అక్షరంన్యూస్):** మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సమాజంలోని ప్రతి ఒక్కరు వారికి సహకరించాలని అందులో భాగంగానే లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో మహిళలు వారి జీవనోపాధి వారే పోషించుకునే విధంగా గత కొన్ని సంవత్సరాలుగా కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్నామని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. స్థానిక మిట్టపల్లి నాగేశ్వరరావు ఇంటి వద్ద వారి కుమారుడు మణికంఠ మీనాక్షిల పెళ్లి రోజును పురస్కరించుకొని వైరాకు చెందిన నిరుపేద మహిళ రాచకొండ మౌనికకు కుట్టు మిషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మహిళలను ఆదుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, కట్ల సురేష్, శీలం పిచ్చిరెడ్డి, తాడికొండ రాము, మిట్టపల్లి నాగేశ్వరరావు, అరుణ, విజయ్ , సౌమ్య, గజ్జల నలిని, తదితరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా వైన్ షాపుల పై ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడులు

- సిండికేట్ వ్యాపారులకు ముందే సమాచారం చేరవేసిన అధికారులు పార్లమెంట్ ఇంచార్జ్ : యెర్రా కామేష్

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /ఫిబ్రవరి.20/ అక్షరం న్యూస్:** గత రెండు రోజులు జిల్లాలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది నిర్వహించిన దాడులు తూతూ మంత్రంగా జరిగాయని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ యెర్రా కామేష్ ఆరోపించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న మద్యం సిండికేట్ దందా పై జిల్లా అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదులు చేసినా స్పందించక పోవడంతో ఎక్సైజ్ కమీషనర్ కు పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అదికారులు గతంలో పిర్యాదులు వస్తే స్థానిక ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా ఏకకాలంలో అన్ని షాప్ లపై ఒకేసారి దాడులు కొనసాగించే వారని ,ఈసారి ముందే మద్యం సిండికేట్ వ్యాపారులకు సమాచారం ఇవ్వడంతో మద్యం అమ్ముతున్న వ్యాపారులు రెండు రోజుల ముందే సిండికేట్ స్టాక్ పాయింట్లకు తాళాలు వేసుకున్నారని ఆరోపించారు. దాడులకు వచ్చిన అదికారులు కేవలం ఒక షాప్ కు మాత్రమే జరిమానా విధించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. దాడులకు వచ్చిన అదికారులు పారదర్శకంగా వ్యవహరించి ఉంటే చాలా షాపుల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలు బయటకు వచ్చేయని పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ రాజ్యంలో బెల్ట్ షాపులు తొలగిస్తామని ఎన్నికల హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జెట్టి ఆనందరావు, రంజిత్, ప్రవీణ్, సందీప్, హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై, డంపులపై దాడులు

**సిద్దిపేట (అక్షరం న్యూస్ ):** ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా 1. సిద్దిపేట పట్టణం కప్పలకుంట్ల వడ్డెర కాలనీ వద్ద,ఒక ట్రాక్టర్,ఏపీ 15వై -4907,కొమిరి కళ్యాణ్,సిద్దిపేట పట్టణం 2. నంగునూరు మండల్ అక్కెనపల్లి గ్రామ శివారులో ఒక ట్రాక్టర్ టి ఎస్ 36 టి ఏ -0055,లింగాల సంతోష్, గ్రామం అక్కెనపల్లి ఇరువురు వారి టాక్టర్లల్లో అక్రమం గా ఇసుక తరలిస్తుండగా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీ సులు పట్టుకున్నారు. మంగళవారం సాయంత్రం పై రెండు ట్రాక్టర్లల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం పై టాస్క్ ఫోర్స్ పోలీస్ అధి కారులు సిబ్బంది వెళ్లి దాడి చేసి రెండు టాక్టర్లను పట్టు కొని సిద్దిపేట వన్ టౌన్ పోలీసులకు,మరియు రాజగో పాలపేట పోలీసులకు అప్పగించినారు.వారు పూర్తిస్థా యిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటారు.

ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడు తూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్,అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతు న్నటువంటి సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచా రం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# మల్దకల్‌లో మడివాల మాచిదేవ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి20/అక్షరం న్యూస్:** మండల పరిధిలో జోగుళాంబ గద్వాల్ జిల్లా మాల్దాకల్ కేంద్రంలో ఆదిశిలా క్షేత్రం మద్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ వెనుక భాగంలో రజక కులస్తుల గురువైన మడివాల మాచిదేవ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మాచి దేవ స్వామి,ఈశ్వర, నంది,గణపతి దేవతామూర్తుల ప్రతిష్టాపన కార్యక్రమం సహస్రాధిక (1037) విగ్రహాల ప్రతిష్టాపన ఆచార్యులు రమేషాచార్య ఆధ్వర్యంలో ఉదయం పతాకావిష్కరణ, గణపతి పూజ, పుణ్యావాచనము,గోపూజ, యాగశాల ప్రవేశము,అగ్ని ప్రతిష్టా,హోమములు, జలాధివాసము,మంగళహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు దంపతులు పాల్గొని వారి ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో సత్య చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. 21 బుధవారం ఉదయం సర్వతో భద్రమండపం, చతుర్లింగ మంటపం, గణపతి మండపం, సకల దేవతల దోష నివారణ హోమం, ధాన్యాదివాసం, పుష్యశయ్యాధివాసం జరుగుతాయని తెలిపారు. ఏ

గురువారం ఉదయం 3:55 గంటలకు యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రాణ ప్రతిష్టలు జరుగుతాయని, అనంతరం పూర్ణాహుతి బలిహరణం దర్పణం, కుంభ దర్శనం, తీర్థప్రసాదాలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలోనే మాచి దేవస్వామి విగ్రహ ప్రతిష్ట మొదటిదని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య హాజరవుతారని మల్దకల్ గ్రామ రజక సంఘం నిర్వాహకులు తెలిపారు.

# బంధనకల్ పాఠశాలకు బీరువాలు అందించిన దాతలు

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-20(అక్షరం న్యూస్):** తన తండ్రి చదివిన పాఠశాలకు బహుమతిగా ఏదైనా ఇవ్వాలని తలిచి వారి తాత అమ్మ పేరుమీద రెండు బీరువాలను పాఠశాలకు అందజేసి వారి ఔన్నత్యాన్ని చాటుకున్నారు సురభి ఆర్యన్. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలన్నారు. చదువుకు పేదరికం అడ్డు కారాదని, కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని తెలిపారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే ధైర్యం, నిజాయితీ ఉండాలన్నారు. చదువుపట్ల ఏకాగ్రత కొనసాగిస్తూనే ఉన్నత విలువలు, ఆశయాలను పెంపొందించుకోవాలని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు సురభి రంగారావు తనయుడు సురభి ఆర్యన్ రావు వారి తాత అమ్మ అయిన సురభి సరస్వతి రాజగోపాల్ రావు జ్ఞాపకార్థం 20వేల విలువచేసే బీరువాలను పాఠశాల కు అందజేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాతలను శాలువాతో కప్పి సన్మానించారు అనంతరం ఆర్యన్ రావు మాట్లాడుతూ వచ్చే పదవ తరగతి ఫలితాల్లో మొదటి మూడు స్థానాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మొదటి బహుమతిగా రు 5000 రెండవ బహుమతిగా రు 3000 తృతీయ బహుమతిగా రు 2000 వేలు అందజేస్తానని వెంటనే రు 10 వేల విలువగల చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజ్ కుమార్ కు ఆర్యన్ రావు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వం పెంచాలని ఉద్దేశంతో మా తండ్రిగారి కోరిక మేరకు అందజేశామని తెలిపారు అనంతరం సురభి రంగారావు మాట్లాడుతూ గ్రామీణ పేద విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని అలవరుచుకోవాలని ముందుకు రావడం జరిగిందని విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు తమ లక్ష్యానికి అనుగుణంగా ఇష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలను సాధించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ మాజీ సర్పంచ్ గుర్రం వెంకటేశ్వరి ఎంపిటిసి రామచంద్రారెడ్డి మాజీ ఎస్ఎంసి చైర్మన్ కస్తూరి శ్రీనివాస్ రెడ్డి దాతలు సురభి రంగారావు ఆర్యన్ రావు,సామాజిక వేత్త సురభి పురుషోత్తము ఉపాధ్యాయులు బాలకిషన్ రవీందర్ రెడ్డి సత్యనారాయణ రాములు శారద రాజశేఖర్ శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ శిక్షణకు వెళ్తున్న 158 స్టైఫండరీ పోలీసు కానిస్టేబుళ్లు..

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 20 (అక్షరంన్యూస్):** పోలీస్ శాఖలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వాన్ని కలిగి వుండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. తెలంగాణ పోలీస్ నియామక మండలి ద్వారా ఎంపికైన వారిలో తొమ్మిది నెలల శిక్షణ కోసం పోలీస్ శిక్షణ కేంద్రాలకు వెళ్ళుతున్న 158 మంది సివిల్/ఏఆర్ స్టైఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ళకు పోలీస్ ఐడెంటిఫికేషన్ కార్డు,
కిట్ అ?ర్టికల్స్ ను పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... . ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలందించే రీతిలో ఇచ్చే తొమ్మిది నెలల పోలీస్ శిక్షణ కాలాన్ని చక్కని అవకాశంగా భావించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని సూచించారు. శిక్షణ ప్రారంభంలో కుటుంబ సభ్యులతో గడిపిన క్షణాలు గుర్తు చేసుకొని భావోద్వేగాలకు గురికాకుండా మానసిక బలం కలిగి వుండాలని సూచించారు. ఏదైనా సమస్య వుంటే తోటి వారితో పంచుకోవడం ద్వారా మానసిక ప్రశాంత కలిగి వుంటుందని అన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి సమస్య వచ్చిన సమర్థవంతంగా ఎదుర్కోనేలా తొమ్మిది నెలలలో శిక్షణ పొందలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పోలీస్ శాఖలోని వివిధ విభాగాలలో ఎంపికైన అభ్యర్థులకు పోలీస్ కానిస్టేబుల్ నియామక పత్రాలు అందజేసిన నేపథ్యంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ నుండి శిక్షణకు వెళ్తున్న158 మందిలో 54 మంది సివిల్ ట్రైనీ కానిస్టేబుళ్ళు, 55 మంది ఆర్మూడ్ రిజర్వ్ కానిస్టేబుళ్ళు వున్నారన్నారు. అలాగే 33 మంది మహిళ సివిల్ కానిస్టేబుళ్ళు,16 మంది మహిళా ఆర్మూడ్ రిజర్వ్ ట్రైనీ కానిస్టేబుళ్ళు వున్నారన్నారు. వీరందరికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీతో పాటు, పిటిసి వరంగల్, సిటిసీ సైబరాబాద్, 8వ బెటాలియన్‌ల్లో తొమ్మిది నెలల శిక్షణ ఇవ్వనునట్లు తెలిపారు. కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ గణేష్, ఏఓ అక్తరూనీసాబేగం, %=×ఙ% లు కామరాజు , శ్రీశైలం, అప్పలనాయుడు, సిఐ అంజలి, సిఐ స్వామి, సిఐ వెంకన్న, సెక్షన్ సూపరిండెంట్ జానకి రామ్ పాల్గొన్నారు.

## పాఠశాలకు క్రీడా సామాగ్రి వితరణ

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఫిబ్రవరి 20(అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండలం జెడ్పిహెచ్ఎస్ లింగన్నపేట పాఠశాల లో 1979-80 %హాజ% బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థి శ్రీ ఓలాద్రి మల్లారెడ్డి,పూర్వ పాఠశాలపై ఉన్న మమకారంతో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేయడం జరిగింది. ఇటీవల దేశ రక్షణ విభాగమైన బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బి.ఎస్.ఎఫ్) లో పనిచేసి రిటైర్ అయి సామాజిక సేవలో పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల బృందం ఓలాద్రి మల్లారెడ్డి ని సన్మానించారు.

### - టిడబ్ల్యూజే143 అధ్యక్షుని పరామర్శ

గంభీరావుపేట మండలంలో 143 టి యు డబ్ల్యు జే హెచ్ అధ్యక్షులు అబ్దుల్ రహీం కు ఇటీవల కంటి ఆపరేషన్ కావడంతో టేస్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు.పరామర్శించారు. ఈ సందర్భంగా కంటి ఆపరేషన్ చేయించుకోవడంపై ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు వీరితోపాటు సేస్ డైరెక్టర్ నారాయణరావు.. బి పార్టీ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్.. శేఖర్ గౌడ్.. పిట్ల శ్రీమతి. శ్రీనివాస్ బండ రమేష్. ఆది ఎంపిటిసి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కేటిపిఎస్ 5,6 దశలలో ఖాళీగా ఉన్న ఓ అండ్ ఎం పోస్టులను భర్తీ చేయాలి

**- కేటిపిఎస్ 5,6 దశల చీఫ్ ఇంజనీర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన జెన్కో కార్యదర్శి : చారుగుండ్ల రమేష్**

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఫిబ్రవరి.20/ అక్షరం న్యూస్బీ కేటిపిఎస్ 5,6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం. ప్రభాకర్ రావు ను టిఆర్. వికె.ఎస్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జెన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా టిఆర్. వికె.ఎస్ 2024 సంవత్సర డైరీ, క్యాలెండర్ మరియు టేబుల్ క్యాలండర్ అందజేసారు. అనంతరం చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్ రావు కు కేటిపిఎస్ 5,6 దశల రీజినల్ కార్యదర్శిగా నియమింపబడిన మహమ్మద్ సుభాని ని పరిచయం చేయడం జరిగినది . ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కేటిపిఎస్ 5, 6 దశలలో ఖాళీగా ఉన్న ఓ అండ్ ఎం పోస్టులు భర్తీ చేయాలని, ఆర్టిజన్స్ యొక్క నిలిచిపోయిన ప్రోభిషన్స్ విడుదల చేయాలని కోరగా చీఫ్ ఇంజనీర్ సానుకూలంగా స్పందించి మీరు తెలియజేసిన సమస్యల పరిష్కారం కొరకు తగు నిర్ణయాలు తీసుకుంటామని హామీనీచరన్నారు. అనంతరం ఎస్. ఈ ఏ.డిఎం వి. వెంకటేశ్వర్లు , ఎస్. ఈ 6 వ దశ జీవి. ధర్మారావు , ఎస్. ఈ సీహెచ్ పి పి. కృష్ణ మరియు డిజిఎం పివి. శ్రీనివాసమూర్తి సుభాని పరిచయం చేసి టిఆర్.వికె. ఎస్ 2024 సంవత్సర డైరీనీ, క్యాలెండర్ ను, టేబుల్ క్యాలెండర్ ను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో 5, 6 దశల రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులు కురుమెళ్ళ రవి కుమార్, ఎం.డి. సుబాని, రాష్ట్ర నాయకులు, జెన్కో నాయకులు , రీజినల్ నాయకులు ,బ్రాంచ్ నాయకులు ,ఆర్టిజన్ నాయకులు, కేటిపిఎస్ 7 వ దశ రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో సమ్మక్క సారలమ్మ లను భక్తులు దర్శించుకునేలా చూడాలి:ఏసిపి

**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 20(అక్షరం న్యూస్):** కొలనూర్ గ్రామ శివారులో 21నుండి జరిగే సమ్మక్క సారక్క జాతర సందర్భంగా జాతర జరుగు ప్రదేశాలను మంగళవారం పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సీఐ జగదీష్, పొత్కపల్లి ఎస్ఐ జి.అశోక్ రెడ్డి, పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఏసిపి కృష్ణ, మాట్లాడుతూ కొలనూరు జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని అదేవిధంగా పోలీసుల సలహాలు సూచనలు జాతరకు వచ్చే భక్తులు పాటించే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని ప్రశాంతమైన వాతావరణంలో సమ్మక్క సారక్క లను దర్శించుకుని వెళ్లాలని సూచించారు. పోలీసులు చూపించిన ప్రదేశంలో వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని రోడ్డుకు అడ్డంగా వాహనాలు పార్కు చేసి ప్రజలకు ఇతర భక్తులకు ఇబ్బంది కలిగించవద్దని సూచించారు. జాతర జరుగు ప్రదేశాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు వాలంటీర్లను ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు క్యూలైన్ల ద్వారా పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డేవిడ్ శ్యామ్ వైస్ చైర్మన్ కొల్లూరి రామచంద్ర నాయకులు కర్రీ సంజీవరెడ్డి బైరి రవి దొడ్డి శంకర్ జాతర నిర్వహించే నిర్వాహకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జక్కంపూడిని పరామర్శించిన ఉద్యమ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు..

**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 20 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు మంగళవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్ నుంచి ఇంటికి వచ్చిన ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయాల్లో ఎంతో సుదీర్ఘ అనుభవం ఉన్న జక్కంపూడి కృష్ణమూర్తి మరలా నిండు ఆరోగ్యంతో ప్రజా జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు బొడ్డు రామ్ లక్ష్మణ్, అనుమోలు కృష్ణ, పోలేపల్లి నాగేశ్వరరావు, మొక్క బసవయ్య, రావుల గోపి గౌడ్, సమ్మెట రామకృష్ణ, మొక్క సత్యనారాయణ ఉన్నారు.

## పాత కట్టకు కొత్త పూత

- తూతూ మంత్రంగా కట్ట మరమ్మతులు
- ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న ఇసుక మాఫియా
- చోద్యం చూస్తున్న అధికారులు

**అక్షరం న్యూస్, ఫిబ్రవరి 20:** గంభీరావుపేట మండలం లోని మల్లుపల్లే వద్ద నుండి సింగసముద్రం లోకి వెళ్లే (లోతు వాగు)వర్షపు నీరు ఎక్కువ ప్రభావంగా రావటంతో కట్ట ఇరుకుగా ఉండడం వలన కట్ట తెగి పంట పొలల్లో ఎకరాల మేర ఇసుక మెటలు పెట్టి ప్రతి ఏటా రైతులు నష్ట పోతునే ఉన్నామని ప్రభుత్వం ఆదుకోలేదని ఇక్కడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏండ్ల తరబడి అధికారులకు స్థానిక నాయకులకు మొరపెట్టుకుంటే వాగుకు మరమ్మతు పనులు మొదలు పెట్టారు.కానీ పూర్తిస్థాయి లో పని చేయడం లేదని ఇక్కడి రైతులు మండిపడుతున్నారు.గుత్తేదారులు పైసలు దండుకోవడం కోసమే పాత కట్టకు కొత్త పూత వేసినట్టుగా పనులను నత్తనడకన కొనసాగుతున్నరనీ.వెంటనే ఉన్నత అధికారులు వాగు మరమ్మత్తుల పనులను పరిశీలించాలనీ ఇక్కడి రైతులు కోరుతున్నారు.ఇది ఇలా ఉండగా మరమ్మత్తుల సాకుతో శరవేగంగా ఇసుక లూటీ కొనసాగుతుంది. ఇసుక రవాణాపై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు ఇచ్చిన పర్మిషన్ కు సమయపాలన లేకుండా ఇసుక మాఫియా అక్రమ రవాణా తో చెలరేగిపోతున్నారనీ. కొందరి జేబులు నింపుతూ ఒక ట్రాక్టర్ పర్మిషన్ తీసుకుని నాలుగు ట్రిప్పుల ఇసుక రవాణా చేస్తు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని పలువురు కొందరిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## రఘునాథపల్లిలో జాతీయ రహదారిపై యూ-టర్న్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి గడ్కారికి వినతి

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఫిబ్రవరి 20:** హైదరాబాద్-భూపాలపట్నం (163) జాతీయ రహదారిపై మండల కేంద్రంలోని విద్యుత్తు సబ్ స్టేషన్ తో పాటు సెయింట్ మేరీస్ పాఠశాల ఎదురుగా రెండు చోట్ల ప్రజల సౌకర్యార్థం యూటర్న్ ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిల పక్షం నాయకులు మంగళవారం ఢిల్లీకి వెళ్లి జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరికి వినతి పత్రం అందజేశారు. దీంతో వెంటనే సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి నేషనల్ హైవే అథారటీ ఆఫ్ ఇండియా అధికారులతో మాట్లాడి అఖిల పక్షం నాయకులు విన్నవించిన సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అఖిల పక్షం నాయకులు పడకంటి రవిందర్, బెల్లె నాగన్న, వల్లాల వెంకటేష్, ఉపేందర్, కీర్తి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తుల జాప్యంపై సీఎం సానుకూలంగా స్పందించాలి

**- సీఎం రిలీఫ్ ఫండ్ సమస్య పరిస్కారానికి కృషి కొత్తగూడెం ఎమ్మెల్యే: కూనంనేని సాంబశివరావు**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఫిబ్రవరి.20/ అక్షరం న్యూస్ :** సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తుల సమర్పణలో జరిగిన జాప్యంపై రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ప్రతి లబ్ధిదారునికి రిలీఫ్ ఫండ్ మంజూరూ చేయాలనీ కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో లబ్ధిదారుల నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులు స్వీకరించిన అనంతరం అయన మాట్లాడుతూ రోగులు ఆస్పత్రి నుంచి డీఛార్జి అయిన తర్వాత ఆరు నెలలలోపు రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవాలనే నిబంధన ఉందని, చాలా మంది సకాలంలో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఎన్నికల కోడ్ దృష్ట్యా స్వీకరణ నిలిచిపోవడంతో ఆరునెలల గడువు ముగిసిపోయిందని అన్నారు. ఒక్క కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సుమారు ఐదు వందల మందికి పైగా లబ్ధిదారులు ఆరునెలల నిబంధన మూలంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని, రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది లబ్దిదారులకు ఈ సమస్య ఏర్పడిందని, దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ఆరునెలల నిబంధన తొలగించి ప్రతి దరఖాస్తును పరిగణలోకి తీసుకొని రిలీఫ్ ఫండ్ మంజూరు చేయాలన్నారు. వైద్య ఖర్చులతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన పేద, మధ్యతరగతి వర్గాలను ఆదుకోవాలని కోరారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## ఐజెయు నేత రాంనారాయణను పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 20 (అక్షరంన్యూస్):** ఇటివల బైపాస్ సర్జరి చేయించుకోని కొలుకున్న టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె రాంనానారాయణ ను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మంగళవారం సాయంత్రం పరామర్శించారు.ఖమ్మం నగరంలో బురహాన్ పురంలోని రాంనారాయణ నివాసగ్రహన్నికి విచ్చేసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర రావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు అమరవాధి రవీంద్ర శేషు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు,సామినేని మురారీ,జిల్లా నాయకులు నలజాల వెంకట్రావ్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ ,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, నగర కమిటి అధ్యక్ష,కార్యదర్శులు మైసాపాపారావు,చెరుకుపల్లి శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి కురాకుల గోపి, కోశాధికారి నామ పురుషోత్తం, జిల్లా నాయకులు మహేందర్ ,వై మాధవరావు, జనార్ధనచారి,మేడి రమేశ్,యోగి ,జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేశ్ రెడ్డి,శేట్టి రంగారావు ,గోరంట్ల వెంకన్న తదితరులు ఉన్నారు.

# చదువుకు సాంకేతిక చేయూత..



**- సిద్దిపేట గర్ల్స్ హైస్కూల్‌కు కార్పొరేట్ హంగులు...**
**- టి హెచ్ ఆర్ కంప్యూటర్ ల్యాబ్....**
**- రూ.50లక్షలతో సిద్దిపేట గర్ల్స్ హై స్కూల్ లో కంప్యూ టర్ ల్యాబ్ ఏర్పాటు...**
**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు చొరవతో .... సి ఎస్ ఆర్ నిధులతో సిద్దిపేట గర్ల్స్ హై స్కూల్ లో డిజిటల్ విద్యా బొదన...**
**- నేడు గర్ల్స్ హై స్కూల్ లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారం భించ నున్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు ...**

**సిద్దిపేట (అక్షరం న్యూస్ ):** సిద్దిపేట నియోజకవర్గం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కృషి తో విద్యా రంగం లో విరాజిల్లుతుంది.ఇప్పటి కే ఇందిరా నగర్ ప్రభుత్వ పాఠశాల గత ప్రభుత్వం లో హరీష్ రావు చొరవ తో నాట్కో వారి సౌజన్యం తో డిజి టల్ బొదన,కంప్యూటర్ ల్యాబ్ తో కార్పొరేట్ స్థాయి లో తీర్చిదిద్దారు.అదే తరహా లో మల్టి పర్పస్ హై స్కూల్, గర్ల్స్ హై స్కూల్ లను అభివృద్ధి చేశారు.ప్రస్తుతం గర్ల్స్ హై స్కూల్ లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కృషి చొరవ తో డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్, ఇంగ్లిష్ మీడియం విద్యార్థుల కు డిజిటల్ బొదన కు 8 క్లాస్ రూమ్స్ లో 8 స్క్రీన్ లు ఏర్పాటు చేశారు.దాదాపు 50 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో గర్ల్స్ హై స్కూల్ లో కం ప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు అయింది.పనులు పూర్తి అయి బుధవారం రోజున మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ప్రారంభించనున్నారు.

**- హరీష్ రావు ప్రత్యేక చొరవ... సిఎస్ ఆర్ నిధులతో...**

రూ.50 లక్షలతో జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ వారి సహకా రం తో సి ఎస్ ఆర్ నిధుల తో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు చొరవ తో 21కంప్యూటర్స్ తో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశారు.పాఠ్యంశాలు ఆన్ లైన్ మాధ్య మంగా నేర్చుకొనేల,అదేవిదంగా ఎనిమిది క్లాస్ రూమ్స్ లో డిజిటల్ పాఠ్యంశాల బోధనకు 8ప్యానల్ బోర్డ్స్ ఏర్పాటు చేశారు.దీనితో బొదన మరింత విద్యార్థుల మెదడు కి అర్తం అయ్యేల వారి మేధస్సు ను పెంచేల ఇప్పటి నుండే సాంకేతిక విద్యను ప్రోత్సహించనున్నా రు.ఇది విద్యార్థులకు ఎంతో మేలు కానుంది...

**హరీష్ రావు సార్ కు థ్యాంక్స్....!!**

మా పాఠశాల ను ఒక కార్పొరేట్ స్థాయి లో అభివృద్ధి చేస్తూ... కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కి విద్యార్థులు,ఉపాధ్యా యులు ధన్యవాదాలు తెలిపారు.ఒక అన్నల... ఒక తండ్రి ల మాకు అన్ని రకాల విద్య ను ప్రోత్సహిస్తు పేద విద్యార్థుల్లో వెలుగులు నింపుతున్న హరీష్ రావు గారికి విద్యార్థులు మనస్ఫూర్తిగా థ్యాంక్స్ హరీష్ రావు సార్ అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**- ఒక ప్రణాళికతో ముందుకెళ్తే విజయం మనదే ఎంపీపీ**

**ఓదెల/పెద్దపల్లి ఫిబ్రవరి 20(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని కన గర్తి పాఠశాల విద్యార్థులు సేవ ధృక్పతంతో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం లో సేవలు అందించాలి. ఎంపీపీ రేణుక దేవి అన్నారు . మంగళవారం రోజు (శ్రీవాణి డిగ్రీ %ఉ% పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిభిరం ప్రారంభోత్సవ%శీ% దాసరి పద్మ హన్మయ్య జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎం.పీ.పీ రేణుకా దేవి ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని కాబట్టి ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యం ఏర్పరుచుకుని దానికి అనుగుణంగా ప్రణాళిక చేసుకొని అదే లక్ష్యం చేరుకోవాలని అదేవిధంగా ప్రతి పనిని కూడా కష్టంతో కాకుండా ఇష్టంతో చేయాలి అని విద్యార్థులు సేవా ధృక్పథంతో ఉండాలని అన్నారు .ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఓదెల జడ్పి.టి.సి గంట రాములు మాట్లాడుతూ సమాజంలో సేవాభావం కొరవడిందని మీరు చేసే జాతీయ సేవ వలన ప్రతి ఒక్కరిలో సేవాభావం పెంపొందాలని ఆశిస్తున్నానని అన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక గారు మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ద్వారా నేటి నుంచి వారం రోజుల పాటు కనగర్తి గ్రామంలో ఇంటింటి సర్వే తోపాటు కొన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్ గారు, గ్రామపంచాయతీ కార్యదర్శి సందీప్ , కళాశాల ప్రిన్సిపాల్ బండారి.కమలాకర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రవణ్, అధ్యాపకులు అంబాల కుమార్, జంగ సంతోష్, సురేష్, భరత్, రజిత మేడం,ఇత్యాల.బాపురావు, తుడి.రాజు ,సాధిక్, దాసరి కుమార్, కోడం స్వామి ,ఇత్యాల.శ్రీనివాస్ విద్యార్థి విద్యార్థినిలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా సహకరించాలి

**- సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా.**
**- భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు.**
**- సమ్మక్క సారలమ్మ జాతర కి పటిష్టమైన భద్రత ఏర్పాట్లు. ఏసీపీ ఎం.రమేష్.**

**గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి ఫిబ్రవరి 20 అక్షరం న్యూస్:** రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపీఎస్., ఆదేశాల మేరకు పెద్దపల్లి డిసిపి చేతన ఐపీఎస్ ఉత్తర్వుల ప్రకారం మంగళవారం గోదావరిఖని గోదావరి వద్దసమ్మక్క సారలమ్మ జాతర భద్రతదృష్ట్యా ఏర్పాటు చేసిన బందోబస్త్ ఏర్పాట్ల పై అధికారులతో, సిబ్బంది తో మాట్లాడి వారికి ఆదేశాలు సూచనలు జారీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీ సమ్మక్కసారలమ్మ జాతర దృష్ట్యా భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా జాతర సందర్భంగా ఏసీపీ -02,సీఐ లు -06 ,ఎస్ ఐ లు 23, ఏఎస్ ఐ /హెడ్ కాన్స్టేబుల్ లు-23, కాన్స్టేబుల్ లు -28, మంది,హెూం గార్డ్స్ 27,సింగరేణి ఎస్ ఎన్ పి సి -48,ఎన్సిసి క్యాండెట్స్ 29 మొత్తం 185 అధికారులు, సిబ్బంది 12 స్పెషల్ పార్టీ సిబ్బంది తో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది అని గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ తెలిపారు.

జాతర ప్రాంగణంలో,జాతర మొత్తం 55 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జాతర మొత్తాన్ని సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచాం అన్నారు.మహిళ భద్రత కోసం మహిళ పోలీసు సిబ్బందిని, షీ టీమ్స్ ను, క్రైమ్ జరగకుండా మఫ్టీ టీమ్స్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

భక్తులకు పోలీస్ వారు చెప్పే జాగ్రత్తలు -సూచనలు పాటించాలి

1.జాతరకు వచ్చే భక్తులు సంతోషంగా గడపాలని అన్నారు.
2.క్యూ లైన్స్ పాటించాలి, బారికేడ్స్ దాటుకి రావద్దు అన్నారు.
3.భక్తుల వాహనాల కోసం ప్రధాన రహదారి ఎంట్రీ పాయింట్ లెఫ్ట్ సైడ్ మాత్రమే పార్కింగ్ ఏర్పాట్లు చేయడం జరిగింది.
4.వాహనాలను జాతర లోపలికి పరిస్థితి లో జాతర లోపలికి అనుమతించబడవు.
5.రోడ్ పైన వాహనాలను పెడితే అట్టి వాహనమును టోయింగ్ వాహనం తో పోలీస్ స్టేషన్ తరలించి సీజ్ చేయబడును.
6.వాహనమును నడిపే వ్యక్తి మధ్యం సేవించి నడిపితే అట్టి వాహనమును సీజ్ చేసి కేసు రిజిస్టర్ చేయబడును.
7.నడవడానికి ఇబ్బందిగా ఉన్న వారికి,వృద్ధులకు, వికలాంగుల కోసం సపరేట్ క్యూ లైన్స్ ఏర్పాటు చేయడం జరిగింది.
8.గోదావరి నది నీటితో లోతుగా ఉన్నది కావున స్నానాలకోసం భక్తులకు ఏర్పాటు చేయబడిన ఘాట్ ల వద్దనే స్నానాలు చేయాలి
09. పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది. అత్యవసర సమయాల్లో పోలీసు కంట్రోల్ రూమ్ ద్వారా పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపినారు.
10.ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే గోదావరిఖని ఏసీపీ రమేష్ 8712656515, సీఐ గోదావరిఖని టూ టౌన్ 8712656520, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ 87126 56516,లేదా డయల్ 100 కు ఫోన్ చేయవచ్చు. పోలీస్ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారు.
11.విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలి, ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తుంచవద్దు, గొడవలు, తగాదాలు పెట్టుకోవద్దు అని అన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.

12.భక్తులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని జాతరని ఆనందించాలి, తిరిగి గమ్య స్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని ఏసీపీ అన్నారు.

ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, సిసియస్ ఏసీపీ వెంకటస్వామి,గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్,ఇన్స్పెక్టర్, వేణు గోపాల్, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.